The First Telugu Bi-weekly in Andhra Desa. The only Telugu Newspaper for H. E. H. The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

ప్రతి సోమ, గురువారములు ప్రకటింపబడును

సం॥ చందా రూ ౭-౦-౦
అర్థ „ „ ౩-౮-౦
విడి ప్రతిక ౦-౧-౪

హైదరాబాదు, (దక్కన్.)

GOLKONDA PATRIKA

HYDERABAD, (Dn.) MONDAY 4-9-33

ఒక వారము తరువాత ప్రాతపత్రిక కోరినచో వెలకు పరిమితి లేదు.

సంపుటము ౭ } శా.శ. ౧౮౫౫ శ్రీముఖనామసం॥ భాద్రపదశు॥ ౧౫ సోమవారము ౨౯-౧౧-౧౩౪౨ ఫ { సంచిక ౩౪

గాంధిగారి వాఙ్మూలము

„జైలునుండి విడుదలయైనపిమ్మట గాంధిమహాత్ముడు తన యుద్దేశ్యములనుగూర్చి యొక వాఙ్మూలమునొసంగిరి.

„కాంగ్రెసువారు శాంతినికోరుచున్నారు. దొరతనము వారుకూడ కోరనిదే శాంతి కుదరగలదు” అని గాంధిగారు నుడివిరి.

„మజల వైస్రాయిగారి సందర్శనము నపేక్షించెదరా!” యని యడుగగా నిశ్చయముగా చెప్పలేనని గాంధిగారు జవాబిచ్చిరి.

„పూనా యొడంబడిక జరిగిన రెండుదినాలకు, హరిజనసేవకై అంతకుపూర్వము నాకీయబడిన సౌకర్యములు రద్దుపరుపబడి నాకు ఆశ్చర్యము గలిగించెను. వినయపూర్వకముగ నేను చేసిన విజ్ఞాపనమునకు, సమాధానము లభింపకపోయెను. తుదకు ప్రభుత్వమువారు హరిజనసేవకై నాకు తగినసౌకర్యములు కల్గింపనియెడల ప్రాణము మరణమగునని యొక యుత్తరము వ్రాయవలసినవాడనైతిని. ఈ యుత్తరమునకు జవాబుగ నవంబరు మాసముల యుత్తరము నాకు పంపబడెను.

„అక్టోబరు ౧౪, ౨౪ తేదుల యుత్తరములలో గాంధిగారు వివరించిన యంశములనుబట్టి కేవలము అస్పృశ్యతా నివారణమునకై యుత్తర ప్రత్యుత్తరముల జరుపుటకును వెలుపటివారితో సంభాషించుటకును గాంధిగారికి స్వాతంత్ర్యమవసరమని ఇండియా దొరతనమువారు గుర్తించుచున్నారు. ఈయంశములనిడవలెను దొరతనమువారు గమనించియుండలేదు.

„గాంధిగారి ప్రచారము ఫలవంతము గావలెనన్న బహిరంగప్రచారమునకట్టి యాటంకము నుండరాదని దొరతనమువారు తెలిపికొనిరి.

„అస్పృశ్యతా నిర్మూలనోద్యమమున గాంధిగారికేలాటి యాటంకముల గలుగజేయుటకును వారు సమ్మతింపరు. శాసనోల్లంఘనముతో నెట్టి సంబంధములేక కేవలము అస్పృశ్యతా నిర్మూలనమునకయి మాత్రమే యుద్దేశింపబడు నీ యుద్యమములకుగల యాటంకములన్నిటిని దొరతనమువారు తొలగించి గాంధిగారు స్వేచ్ఛగా ఇతరులతోడి సంభాషించుటకును, ఉత్తరప్రత్యుత్తరముల జరుపుటకును వసతులగల్పించుచున్నారు. అవసరమని తోచినప్పుడెల్ల అధికారులు గాంధిగారి సందర్శకులతో సంభాషించుచు ప్రవేశించుటనుండుటకును, వారికి తక్క ప్రత్యుత్తరములను ఎప్పటికప్పుడే తనిఖీ వేయుటకును గాంధిగారంగీకరించుచున్నారు.”

„ప్రభుత్వమువారి యుత్తరువులపై గాంధిగారు తమ యభిప్రాయము నిట్లు వెల్లడించిరి:—„ఈయుత్తరువులు నా యవసరములను పూర్తిగ గమనించియే చేయబడినవి. ౨౧ రోజుల యుపవాసమైనపిదప దొరతనమువారు నన్ను రిలీజు చేసినపుడు హరిజనసేవకై నాకెట్టి యాటంకము లేకుండ జేయవలెనని నేగోరిన కోరికపై చర్య గైకొనవలసివచ్చెను. రాజఖైదీనైనను, పయితరగతిఖైదీనైనను ఫలితార్థ మొకటేయగును గనుక అట్టివివక్ష కేవలము అసంగతమనియే నాయభిప్రాయము.

„సెప్టెంబరునైతే నేమి నవంబరునందయితే నేమి ఇప్పుడయిననేమి సత్యమయిన అంశమొకటియే. నేజీవింపవలసినచో జైలున హరిజనసేవ సాగవలెను. హరిజనసేవ జైలునందు సాగకపోయినా నేనైన జీవముల బాయవలెను. ఈరెంట నొకటి తప్పదు

నేను ప్రారంభించిన హరిజనసేవను నేను చెరసాలలో నున్నను ఈవలనున్నను గూడ నాకు సంపూర్ణస్వేచ్ఛ యుండవలెను. ఇట్లు నేను లమిట పొరపాటే యయినయెడల నాయుపవాసము అవినయముగా భావింపబడును గనుక దొరతనమువారుగాని ప్రజలుగాని దానిని లెక్కచేయరు. అది సరియేయగునెడల దానినే బలవత్తముగా గ్రహింపవలెను.

„౨౧ రోజుల ఉపవాస సందర్భమున నన్ను విడుదల చేసినప్పుడు నేను హరిజనసేవయందు చూపినంతకంటె విశేష శ్రద్ధను రాజకీయములందు జూపినట్లు ప్రభుత్వమువారి ప్రకటనలో చెప్పబడినది. ఇంతకన్న మిథ్యాకల్పనము వేరొకటి యుండజాలదు.

„నేనారోజులలో జేసిన పనులన్నిటిని బుజువు చేయగలను. గాని కొన్ని ప్రధానాంశములను మాత్రమే యుదహరించుచున్నాను. ఉపవాసము ౨౧ రోజులలోను, అనేక పిదప దార్ఢ్యము చేకూరునంతవరకును వ్రాయుటకుగాని మాటలాడుటకుగాని శక్తిలేనిదైన కేవలము భగవద్ధ్యానమునందును, భగవంతునివిభూతిలైన హరిజనులనుగూర్చి యోచించుటయందు [illegible] గడపితిని. అటుపిమ్మట విశ్రాంతి లేకుండ మాట్లాడగల శక్తి కలుగగానే పూనాలో నుండి హరిజనసేవా నిరతులైన పలువురు నాయకులతో నేను సంభాషించితిని. వ్రాయుటకు శక్తివచ్చిన యనంతరము మొదలు హరిజనులను గూర్చియే వ్రాసితిని.

„పూనాయందు నేను కాంగ్రెసునాయకుల యిష్టాగోష్టి సభకు వెళ్లినమాట నిజమే సత్యాగ్రహమునుగూర్చి అప్పుడు నేను రాజకీయనాయకులతో పలుమారు సంభాషించితిని. అందెట్టి రహస్యమునులేదు. అందుకు నేను లజ్జింపనవసరములేదు. శాసనోల్లంఘనము నాజీవితమున ముఖ్యాంశమేయయినను శాసనోల్లంఘనము నిమిత్తమై విశేషకాలము ధారవోసియుండలేదు. నేనపుడు కాంగ్రెసునాయకుల సభలో నొసగిన సలహాలవలన శాసనోల్లంఘనము విషయమై పనిచేయవలసిన యవసరమే అపుడు కలుగలేదు

„నేను అహమదాబాదు వెళ్లినపిమ్మట నా ఆశ్రమమును విరమించుటతోనే నేను హెచ్చుకాలమును వినియోగించితనని చాలమంది తలంచుచుండవచ్చును. గాని అచట హెచ్చుగా నా కాలమంతయును హరిజనసేవకే వినియోగింపబడెను. ప్రార్థనలు జరుగునపుడును యితర వేళలలోను వేలకొలది ప్రజలు సమావేశమగుచుండిరి. ఆ సమావేశములలో నేను మాటలాడినపుడెల్ల అస్పృశ్యతా నిర్మూలనమునుగూర్చి మాత్రమే మాటలాడియుంటిని ప్రతిసభలోను హరిజననిధికై ధనమును గ్రహించియుంటిని. ప్రజలు ఉదారభావముతో హరిజననిధికి యథాశక్తిని ధనమొసగిరి. ఆ ధనమంతయును హరిజననిధికే యొసగబడెను. దీని నెవరైన కాదనినచో నేనట్టి నిదర్శనముల నెన్నిటినైన చూపగలను.

„నేను దొరతనమువారి ఖైదీగాయున్నప్పుడు వారు నాకు మనఃపూర్వకముగా చేసిన వాగ్దానమును వారు [illegible]ని భంగపరచి యుండిరి. ఆ చర్యను సమర్థించుటకే నేను చేయనిపని చేసితినని నాపైన నిందమోపుట ఎవరికినిగూడ తగదు. అట్టిచో ప్రభుత్వోద్యోగి కనలేతగదని మాయమర్మముల నెరుగని నా మనసునకు తోచుచున్నది.

„గాంధిగారు కావలెనని కారాగృహవాసమును కోరుచు చెరసాలలోనుండి హరిజనసేవ నొనరించుటకు సౌకర్యములను కోరుచున్నారు. ఇవిరెండును పరస్పర విరుద్ధములు” అని భారత శాసనసభలో హోము మెంబరు తెలిపినట్లు యిప్పుడే నాకు తెలిసినది. ఇవిరెండును పరస్పరవిరుద్ధములు కావు. నేను చెరసాలలోనుండి సత్యాగ్రహ ప్రచారమును చేయుటకు సౌకర్యములను కోరినచో నది విపరీతచర్యయగును గాని హరిజనసేవకొరకు సౌకర్యములను కోరుట విపరీతచర్య కానేరదు.

పౌరకార్యములు నాలవు

„[illegible] కార్యములు [illegible] నియమములు [illegible] జరుగ [illegible] అత్యల్పము [illegible] సంస్కృతుల [illegible]

[illegible] గలవారిలో [illegible] చెయుటకు నావ [illegible] అటుల [illegible] ప్రసిద్ధ [illegible]

[illegible] ప్రత్యేక [illegible] సేవ [illegible] నాకు మాత్రమే పవిత్రము [illegible]

[illegible] ప్రయత్నము [illegible] ఆనందముగా [illegible] రెండు పక్షముల [illegible] సిద్ధాంతము [illegible] దేనియును చెప్పజాలను

[illegible] సంవత్సరములు [illegible] అనుమతి [illegible]

„[illegible] నాకు మరల [illegible] నాకెట్టి [illegible]"

అని మహాత్ముడు నుడివెను. విలేఖరుల [illegible] ప్రశ్నలకు [illegible] సారాంశమే యీ [illegible]

మహా త్రిమర్దనము

అన్ని నొప్పులకు [illegible]

తలనొప్పి, [illegible] నొప్పి [illegible] సకల [illegible]

తేలు, ఎలుక, [illegible] మొదలగు విషక్రిములు [illegible] ఒకసారి పరీక్షించిన తెలియును

[illegible] హైదరాబాదు-దక్కను.

భగవాన్‌లాల్ నారాయణ్ జీ అత్తరువ్యాపారులు

[illegible] హైదరాబాదు

మావద్ద అన్నివిధములైన స్వదేశీ అత్తరులు తైలములు అగరుబత్తీలు కుంకుమపువ్వు [illegible] అమ్మబడును

జాబులు

"ఒక రెడ్డి" గారికి జవాబు

—

గురువారము, మెహరు ౨౫ వ తేదీయొక్క గోలకొండపత్రికయందు ప్రచురింపబడిన "ఒకరెడ్డి" గారి జాబును గమనించితిని. నాకా వ్యాసమునందలి బాలికల వసతిగృహ ప్రశ్నలతో అంతగా సంబంధములేదు. ఆ సంఘయొక్క కార్యనిర్వాహకులు తత్ప్రశ్నలకు తగుప్రత్యుత్తర మిచ్చెదరను నమ్మకముచే, "రెడ్డి" గారి వ్యాసమునుండి క్రింద నుదహరింపబడిన భాగమును మాత్రమే విమర్శింపదలచినాను.

"౧౫ యేండ్లనుండి ... ... పెద్దపెద్ద వ్యక్తులు నడుపుబాలుర వసతిగృహ మిట్లుండె........"

రెడ్డిగారి పై నుదహరింపబడిన నేరారోపణలు రెడ్డిహాస్టల్ పై అనాలోచితముగను అసత్యపూరితముగను అనుభవరహితముగను గావింపబడినవని నా నమ్మకము. నాకీ వసతిగృహముతో సుమారు పదునాలుగు (౧౪) సంవత్సరముల నుండి కొంతకాలము విద్యార్థిగను కొంతకాల మితరవిధముగను సంబంధముకలదు, గాన రెడ్డిగారు మోపిన నేరములు మిక్కిలి అసమంజసముగా నున్నవని వినయపూర్వకముగా విన్నవించుచున్నాను. రెడ్డిగారి జాబును చదువుటచే హైదరాబాదు రాష్ట్రపు రెడ్లలో యీసంస్థపై దురభిప్రాయము ప్రబలునేమోయను సంకోచముచే యీక్రింది విమర్శనము గావింపవలసిన అవసరము గమనించినాను.

"ఈ "ఒకరెడ్డి" గారి వచనములను ఒకటొకటిగా విమర్శింతము. ప్రప్రథమమున నే వారు "౧౫ యేండ్లనుండి మొగపిల్లలకు గావింపబడుచున్న యేర్పాటులన్నియును గమనించుచున్నా" నని నుడువుచున్నారు. వారుగలిగిన విచారమేమనగా (౧౫) సంవత్సరములు గమనించినప్పటికి నిజమైన పరిస్థితులు తెలియలేకుండె నున్నారు.

రెండవ విషయమునందు రెడ్డిగారీ హాస్టలును పూటకూళ్లగృహముగా నిర్ధారణ గావించియున్నారు. పూటకూళ్ల గృహమునందలి యేర్పాటు లేవిధముగ నుండునో మొదలు తెలుసుకొని దానిని రెడ్డిహాస్టల్ తో బోల్చిచూచి యీసంస్థ పూటకూళ్ల గృహమేనాయను విషయము పరికింతము. పూటకూళ్ల గృహము సామాన్యముగా ద్రవ్యార్జనోద్దేశముతో స్థాపింపబడును, ఈ "ఒకరెడ్డి" గారు రెడ్డి జనసంఘముపైన మిక్కిలి అభిమానముగలవారుగా వారిలేఖను సంపూర్ణముగా చదివిన వారికి తేటతెల్లము కాగలదు. రెడ్డి జనసంఘము యీ జమాన్యమున జరుపబడుచున్న యీసంస్థ ద్రవ్యము ఆర్జించు ఉద్దేశముతో జరుపబడుచున్నదని విద్వేషపూర్వకముగా నిరూపింపగలరా? పూటకూళ్ల గృహమునందు ఒక భోజన సదుపాయములు మాత్రమే యుండి ఇతర సదుపాయము లేమియుండవని అందరకు తెలిసిన విషయమే. రెడ్డిహాస్టల్ కార్యనిర్వాహకులు స్వార్థత్యాగముచేత స్వకీయమైన ముఖ్యకార్యముల నంతగా సంయుగొనక విద్యార్థులయొక్క శారీరక మానసిక, నైతికాభివృద్ధికై చేయింబడిన కృషి[illegible] గమనించియు విమర్శించినారా? విద్యార్థులకు హాస్టలునందు నానావిధాభివృద్ధికై యెన్నియో యేర్పాటులు గావింపబడియున్నవి. [illegible] వారు సకాలమునకు హాస్టలు ఫీజు చెల్లింపజాలనిచో అధికారులు యెంతయో సహానుభూతిని వహించి అనుకూల సమయమునందు ప్రోగుగావించెదరు. యీ యేర్పాటుల విషయమందు యెన్నియో సంగతులు వ్రాయవలసి యున్నప్పటికి వ్యాసము పెరుగునేమోయను సంకోచముచే వదలవలసి వచ్చినది. యిటేసంస్థను "పూటకూళ్ల గృహము" యని నామకరణము చేయు రెడ్డిగారి సాహసమునకు నే నచ్చెరువందుచున్నాను.

"[illegible] సంబంధించినంతవరకు [illegible] అని రెడ్డిగారు నుడువుచున్నారు. [illegible] వసతిగృహ యేర్పాటు లేవిధముగ నుండునో రెడ్డిగారే నిర్ణయించినచో వానినుండి కార్యనిర్వాహకులు వారు తెలుపిన [illegible] (౧౫) సంవత్సరములు యీసంస్థయందు విద్యార్థిగా నుంటిని. యేర్పాటులన్నియు సాధ్యమైనవరకు సమంజసముగ నేగావింపబడినవని ఘంటాపథముగా [illegible]

నచో విషయములన్నిటిని [illegible] నిరూపింపగలరు.

"పిల్లల వసతిగృహమునందు రాత్రి ౧౨ ఘంటలవరకు కలవరపెట్టవలె యుండగూడదను [illegible]. పిల్లలు రాత్రి యెనిమిదిఘంటలపిదప చదువులేక పోగూడదను నిబంధనగలదు. యెనక్కైన నిబంధనను [illegible]గా ప్రవర్తించిన తగుచర్య గైకొను యేర్పాటులన్నియును గలవు. ఒకరిద్దరు విద్యార్థులానిర్ణయముగ గావించిన మిస్ మెయో వాదనప్రకారము ఆనేరము సర్వ మొత్తముపై మోపుట అన్యాయము.

నేనిమూ విషయమందు రెడ్డిగారికొక మనవి చేయుచున్నాను. [illegible] పాడకట్టుచున్నది. పిలుము పరిశ్రమ పాశ్చాత్యదేశములయందు బాలుర సర్వతోముఖాభివృద్ధికై జయప్రదముగా నుపయోగింపబడుచున్నది. ముఖ్యముగా ఇంగ్లాండు, అమెరికా, జర్మని దేశములందు గత (౧౫) పదియేను సంవత్సరములలో బాలుర శారీరక మానసిక నైతికాభివృద్ధికై యెంత యుపయోగపడినదో రెడ్డిగారు తెలుసుకొనిన బాగుండెడిది. యీపరిశ్రమ యందు బాలురను చెడుమార్గములందు బోవ అవకాశములేదని చెప్పుటకు నేను సాహసించుచు ఆదేశముగ హైదరాబాదునందు ప్రదర్శింపబడు పిక్చర్లన్ని నీతిరహితమైనవని చెప్పజాలను. గాన కొన్ని హాస్టల్ కార్యనిర్వాహకులు నీతియు ప్రపంచజ్ఞానమును బోధించునట్టి ప్రదర్శనముల మాత్రము అప్పుడప్పుడు చూడబోవుటకు ఏర్పాటు గావించియున్నారు. ఈ యేర్పాటు సమంజసముగా నున్నదనియే నాయభిప్రాయము.

నేనిహాస్టలు సంపూర్ణనిర్దోష ప్రాయమైనదని చెప్పను. ప్రపంచములో నేది దోషరహితముగా నున్నదో రెడ్డిగారిని ప్రశ్నించుచున్నాను? పురుషోత్తముడగు మహాత్మా గాంధిగారిచే నడుపబడుచున్న ఆశ్రమవాసులు కొందరు నీతిబాహ్యతకు లోబడిరని మహాత్ముని ప్రకటనవల్ల తెలియుచున్నపుడు రెడ్డిహాస్టల్ యందు స్వల్పదోషము లుండవచ్చును. అంతమాత్రమున సంస్థనంతయు దూషించుట న్యాయముకాదు. కనుక రెడ్డిమహాజనులు "ఒకరెడ్డి" గారి దోషారోపణలచే దురభిప్రాయము పొందకుందురుగాక.

ఇట్లు విన్నవించు
రావి నారాయణరెడ్డి

— —

[మ, రా, శ్రీ గోలకొండ పత్రికాధిపతిగారికి

అయ్యా!

ఈలేఖను తమ అమూల్యమగు పత్రికలో ప్రచురించి దీని ప్రత్యుత్తరమున్న యెడల ప్రచురించుగోరుచున్నాను.

హైదరాబాదులోని జనులసంఖ్యలో మున్నూరుకాపు జనసంఖ్య సుమారు రెండులక్షలవరకు నున్నట్లుగా తెలియుచున్నది. ఇక్కడి నివసించు రెడ్డిసోదరులు పద్మశాలి సోదరులు మున్నగువారి యించుమించు సంఖ్యతో సమానముగా యున్నట్లుగా తెలియుచున్నది.

ఇదివరకు రెడ్డి మహాశయుల పద్మశాలీయుల మహాసభలు జరుపబడినవి. రెడ్డి వసతిగృహముగూడ ఏర్పాటు గావించియున్నారు.

మున్నూరు కాపుల సోదరులుగూడ రెండు సంవత్సరములనుండి గా [illegible] సుమారు ౭౦౦౦ లకు పైగా సోదరులు సమావేశమైనట్లు పత్రికలో చూచియున్నాను. అందులో మహాసభ సమావేశము సహాయమునకు శ్రీయుత సంగ రామయ్యగారు (౫౦,౦) రూపాయిల విరాళము నొసగినట్లు మరియు శ్రీయుత శ్రీపతిరంగయ్యగారు వేయిరూపాయిల మా స్వజాతీయ కార్యాభివృద్ధికొరకై నొసగినట్లు తెలిసినది.

పూనాలో బొంబాయి నివాసులగు మన జాతీయసోదరులు మహాసభ సమావేశ పరచినట్లు పత్రికలో చూచియున్నాను గాని హైదరాబాదు స్వజాతీయ సోదరులు [illegible] చేయుట కేమికారణము తెలియకున్నది.

(౧) ఏకార్యమునకు ధనమవసరము దాని లోపమున్న ను కార్య మారంభించిన మనజాతీయ సోదరులు అవశ్యముగా ధనసహాయము చేయగలరని నమ్ముచున్నాను.

(౨) కార్యకర్తల అవసరము ముఖ్యమైయున్నది. త్సాహపూరితులగు నవయువకులుండగా మహాసభ కార్యమునకు ఏమాత్రం ఆటంకము కలుగదని నమ్ముచున్నాను.

ఇట్లు
మున్నూరు కాపు

— —

పల్లెటూరి ప్రజల నివేదనము

హరిజనోద్ధరణము

(మా విలేఖరి)

నిజామాబాదు ౨౫-౧౧-౪౨

ఖస్బా నిజామాబాదులో శ్రీయుత గంగారెడ్డి పోలీసు పటేలుగారి గృహములో సమారాధనకు ముందు గణపతిస్థాపనచేసి భాద్రపదశుద్ధ ౧౧ మొదలుకొని హరిజనులతోగూడి సప్తాహముపు మిక్కిలి ఉత్సాహముతో పూజా భజనలు గావించుచున్నారు. ఈ ఉత్సాహము అనంతచతుర్దశివరకు జరుగగలదు. గతదినములలో శ్రీయుత వి. కిషన్‌రావు, నారాయణరావు, రామకిషన్‌రావు, శంకరరావు వకీలు, ఆనందరావు శేషాద్రి శ్రీనివాస్‌గార్లు అస్పృశ్యత విషయములో ఉపన్యసించినారు

——

"తల్లాడ"

(స్వకీయవిలేఖరి)

రైతుసంఘ స్థాపనము

మధిర తాలూకాలో చేరిన ఈ గ్రామమందు స్వస్తిశ్రీ చిత్రభానుసంవత్సర భాద్రపదశు ౩ బుధవారము రోజున రైతు సోదరులందరు ఏకీభవించి "తల్లాడ రైతుసంఘ"మను పేరుతో నొకసంఘము స్థాపించుకొని యీక్రింది తీర్మానములు గావించిరి.

౧ రైతుసోదరులయందు పరస్పర సానుభూతి గలిగించి వారియభివృద్ధికై పాటుపడుచు, సాంఘిక దురాచారముల నరికట్టుకొనుచు బాలబాలికలకు ప్రాథమికవిద్య నేర్పించుటయే ముఖ్యోద్దేశము

౧ మా మున కొకపర్యాయము మందరము కలిసి వ్యవసాయాభివృద్ధికి మార్గము నాలోచించుట

౨ మనకు తెలియనివిషయములు ఏవైనకలో అట్టివాటి నిగురించి జిల్లాయిల శాఖవారినుండి తెలుసుకొనుచుండవలయును

౩ మనలో యవరికైన అన్యాయము కలిగినప్పుడు దానిని నివారించుటకు పట్టుదలగా ప్రయత్నము చేయవలయును

౪ మనలో సాధారణముగా తగాదాలు కలిగినప్పుడు మనమేర్పరచుకొన్న కార్యనిర్వాహకులు చెప్పినట్లు పరిష్కారము చేసుకొనవలయును

౫ వ్యవసాయశాఖవారు మన సౌకర్యార్థము తెప్పించి యిచ్చు నవీన పరికరములను, సంఘములో వ్యాప్తిగా చందాలు ప్రోగుచేసి తెప్పించుతీర్మానములు చేసుకొని, తెప్పించుకొని వ్యవసాయాభివృద్ధి గాంచవలయును

సభ్యులు

శ్రీయుత వేమిశెట్టి సీతారామయ్య గుప్తగారు అధ్యక్షుడు
వేమిశెట్టి సూర్యనారాయణగుప్తగారు ఉపాధ్యక్షుడు
వేమిశెట్టి లక్ష్మీనరసింహం గుప్తగారు కార్యదర్శి
,, కోనా నాగభూషణముగుప్తగారు, సహాయకార్యదర్శి

పాలక సభ్యులు

,, గుంటుపల్లి రామచంద్రయ్యగారు.
,, యాచవరపు చినరామయ్యగారు
,, గుంటుపల్లి కోటయ్యగారు
,, గుంటుపల్లి నర్సయ్యగారు
,, గుర్వాల నారయ్యగారు
,, యాచవరపు రామయ్యగారు

సంఘద్రవ్యము అధ్యక్షులగారియొద్దనే యుంచుటకు తీర్మానించనయినది.

గ్రంథాలయ స్థాపనము

రైతుసంఘ స్థాపన సందర్భమునందే, "స్వాతంత్ర్యశ్రీ గ్రంథాలయ" మనుపేర నొకసంస్థను స్థాపించి ఈ క్రిందివ్యక్తులను సభ్యులుగా నెన్నుకొనిరి.

శ్రీయుత వేమిశెట్టి అనంతరామయ్య గుప్తగారు అధ్యక్షుడు
,, కొండుభొట్ల రామశాస్త్రిగారు అగ్రాసనాధిప
ఉపాధ్యక్షుడు
,, నేమలి జగన్నాథము శర్మగారు కార్యదర్శి
,, కొండుభొట్లకృష్ణమూర్తి శర్మగారు సహకార్యదర్శి
,, రంగు వెంకటనారాయణగారు పుస్తకాధ్యక్షుడు

పాలక సభ్యులు

,, వేమిశెట్టి వీరనాగభూషణముగుప్తగారు
,, వేమిశెట్టి సూర్యనారాయణ గుప్తగారు
,, కొంటపల్లి రామచంద్రయ్యగారు
,, వేమిశెట్టి లక్ష్మీనరసింహ గుప్తగారు,

స్థాపనా సందర్భమునందే శ్రీయుతవేమిశెట్టి సూర్యనారాయణగుప్తగారు పదరు గ్రంథాలయమునకు కృష్ణాపత్రిక తెప్పించియిచ్చునట్లు వాగ్దానముచేసిరి.

గ్రంథాలయద్రవ్యము అధ్యక్షులవారియొద్దనే యుంచుటకు తీర్మానించనయినది

——

పెద్దగుండవెల్లి

కాలమానము

నెలరోజులనుండి వరములులేవు ప్రస్తుతపైరంతయు యెండిపోయినది కరాకాలిచ్చే ధంగమునవచ్చిన పిరుతో వరిపైరు సాగుచేయబడినది ఫలించునదరకు నడుచాలు పాటపడెదరు. పన్నులు తప్పవు. వివిసమునకు తప్పించుకొనుగనుమారు రైతులు భయపడుచున్నారు దాన్యములకు ధరలేనందున బుణములపాలై యున్నారు గోదుమలు పైరొకటి పోటన్నట్లుగెను సుజాలు వగైరా దండుగనుబడు మిగిలెను మ వ. శ్రీజాత్రపభువుగారు రైతుల కష్టములు లోమాలాగ్రముగ విచారించి మాఫీ యివ్వగలగిన సంతోషము

——

కమలాపూర్ గ్రామము

గ్రామోద్యోగులు హరిజనులు వరితోటలు సాగుచేసిన భూములందు పంటలేవి బుణములకు సరిపడలేక రైతులు అష్టకష్టములను పడుచున్నారు. కొంతమాఫీయివ్వగలరని యున్నారు. వికృతి సంవత్సరములో సాగుచేసిన రైతుల భూములకు సంవత్సరములపన్ను గమనించి మాఫీచేయవలెనని ప్రయత్నము చేయుచున్నారు. పన్నుమాఫీకొరకు రైతుల పక్షమున చేయవలసిన ప్రయత్నము చేయుచున్నాము. దయయుంచి మాఫీకొరకు ప్రభుత్వమువారు దయయుంచవలసినది. [illegible]

పత్రికలు

గోలకొండ పత్రికవచ్చుచున్నది. కొంతకాలము క్రమముగా రాలేదందున సరిగనందుటలేదు. వ్రాయబడిన విషయములు సరిగ గ్రహించుచున్నారు. రైతులసంబంధించిన సంగతులు వ్రాయవలెనని ప్రార్థన. వాటివిషయముగ సత్యాసత్యములు గ్రహించగోరుచున్నాము. తిలంమచున్నా ము శిష్టిపేట తాలూకా రైతుల కష్టములేమాత్రము ప్రకటించుటలేదు. ధర్మాజిపేట, గుండెపల్లి మల్లుపల్లి మొదలగు గ్రామముల కష్టములు వ్రాయబడిన గ్రంథములగును "అప్పులు తీర్చుకొనుమని పెండ్లాడి లేగల కొట్టివేయుచున్నట్లు" మాఫీకొరకు అగచాట్లు పడుచుండి రైతుల కనేకమైన కష్టములు కలుగచేసినారు. చేయుచున్నారు కావున పత్రికాధిపతులు సానుభూతిగల వారై యిండు రైతుల కష్టములు వ్రాయగలరని మనవి.

ఆరంభశూరత్వము

పూర్వులు కట్టించిన శివాలయము శిథిలావస్థయందున్నందున నీతాను చేయించవలెనని విరాళములు పోగుచేయు మా రా, నర్సింగరావు వి పెద్దరాఘవరెడ్డి గార్లు ముందంజవేసిరి, కొంతవరకు సఫలతగాంచిరి. పని ప్రారంభించిరి. తరువాత మానుకొనిరి

ఆరోగ్యము

గ్రామమున నెప్పటివలెనే దిరువు ముడికిరోగములు. పెంటకుప్పలు బజారునబోవు మార్గమున దోమల పరిమితముగా నున్నవి. ప్రజలు వాటిద్వారా అనారోగ్యముగా విని పడుచున్నారు. గృహములుగూడ యనేక చెత్తతో నిండియుండును కొన్ని సంవత్సరములుగడచిన వెల్లవేయుటను ఆముకొని నానారోగములకు పాలగుచుందురు. కాని శ్రద్ధవహించరు. నుంచిరిను చెత్తగ్రమ్మి విరు యనారోగ్యముగా నుండిన భావి వే ల్లాగురు.

——

రైతు బ్రతుకు—దుఃఖసాగరము

(ఎమ్మార్ చెన్నారెడ్డి, [illegible]రెడ్డి)

రైతు చాలా కాలమునుండి విపరీత బాధలకు లోనగుచున్నాడు. వీరిని బెదరింపని వారుండరు. సౌఖ్యమెరుగక చలియనక, ఎండయనక వానదేవునిపై భారమునిడి, కృషిసలిపి జీవితము గడుపు రైతు నిరంకుశ ప్రభువుల చేతిలో తోలుబొమ్మవలెనుండి ధాన్యోత్పత్తికి కారకుడైనను తినుటకు తిండిలేక, కట్టుటకు బట్టలేక; మాడుచున్నది. పల్లెటూళ్ళ నెరిగినవారికిది తెలియకుండదు. హా! సర్వోత్తమ వృత్తియనదగిన వ్యవసాయ మవలంభించిన రైతు యింతటి కష్టముపాలయ్యెగదా సర్వేశ్వర మహిమ యికముందెట్లున్నదో! దురూహ్యము.

ప్రభుత్వమువారు రైతుల శ్రేయము గోరిచేయుచున్న సౌకర్యములలో చాలామట్టుకు రైతునకు లభించుటలేదు గ్రామాధికారులు, జమాబందికర్చులు పూరకర్చులు, మున్నగు పేరులతో నగదు డబ్బువసూలుచేసి, క్రింది ప్రభుత్వాధికారులకు పంచిపెట్టి వారినిలోబరచుకొని నోరెరుగని రైతులనాహ్యలన్యాయము చేయుచున్నారు మరియు అధికారులు, "దౌరా" వచ్చిన యెడల తినుబండారములు మొదలుకొని వారికి కావలసిన వన్నియు రైతులనుండి వుచితముగానే పొందుచున్నారు భూములన్నియు దేశముఖ్ల చేతులనో! దేశపాండ్య చేతులనో పడియున్నవి. స్వయముగా కృషిచేసి బ్రతుకువారలకు గలభూమికంటె యితరులచేతులలోనే అధికముగా గలదని చెప్పవచ్చును. ఈ పరిస్థితులలో జమీనుదారు దగ్గర కృషకుడు, "కవులు"నకు తీసికొనవలసివచ్చు చున్నది. వారుభూములకు పెట్టినదే పేరు. మన దేశమువారు వేరొకపని తెలియని వారగుటచే జమీనుదారుల నిరంకుశ పన్నులకులోనై మరింత పాడగుచున్నారు.

తమపై జరుగుచున్న "ఎక్ట్రా జమాబంది, కర్చులు, మున్నగు అక్రమముల అధికారులతో విన్నవించుకొనిన, గొంగడివాండ్ల మొరపై శ్రద్ధగొను అధికారి పైకారణమువలన కనబడదు. రైతులు విద్యాహీనులై నిర్ధనులగుటచే కేంద్రప్రభుత్వమువరకు రాజాలకున్నారు. ఎవరైన ధైర్యముతో కేంద్రప్రభుత్వముకడ విన్నవించుకొనిన క్రింది అధికారులకు విచారణకై వ్రాయుటలో పూర్తియగుచున్నది. అనగా, నిజమును గప్పిపుచ్చుచు పాత్ర్యమును చదరగొట్టుచున్నారు. పైఅక్రమము వసూల్పద్ధతివిధిగా వసూలుచేసి అధికారులకు పంచిపెట్టవలెను. లేనియెడల కొంతకాలములోనే (గ్రామాధికారుల) తమ పదవినుండి తొలగింపబడుదురు. కాబట్టి గ్రామాధికారులు చిత్ర, విచిత్రమైన వలలపన్ని వసూలుచేయుచు రైతుల కవిశ్వాసులయినారు.

పల్లెటూళ్ళయందు నివసించుచున్న రైతులు కన్నులార గాంచినవారు. "రైతుబ్రతుకు ప్రపంచవరకమని" చెప్పకమానరు. వుత్తంజిరాత్, మధ్యంబేపార్, కనిష్ట్ చాకిరియని పెద్దలు వర్ణించిరి గాని కాలమునుబట్టి వుత్తంచాకిరి, మధ్యంబేపార్, కనిష్ట్ జిరాత్ గా మారినది కనుకనే, నేటివిద్యావంతులు కాయకష్టమును కడు హేయముగా దలంచి చాకిరి నవలంభించుచు కాయకష్టులను హేయముగా జూచుచున్నారు ఇట్టి పరిస్థితులలో ప్రతివాడును కాయకష్టమునుండి విముఖులగుచున్నారు ఇది యెంత మోసకర విషయము.

అధికారుల నిరంకుశత్వమునకు లోనైవిముక్తిలేక తల్లడిల్లుచున్న రైతు "గోరుచుట్టుపై రోకటిపోటన్నట్లు" ధాన్యముధర పడిపోయినందున విపరీత చిక్కులలోనై సర్కారుకు శిస్తు దీసియుండు గ్రామాధికారులకు, క్రింది ప్రభుత్వాధికారులకు చెల్లింపవలసిన అక్రమము డబ్బుచెల్లింపలేక, "రైతుకు శక్తి లేదనియెడి రాజ్యక్షీణత" యని సూక్ష్మవేదాంతులెరుగుదురు గనుక ప్రభుత్వమువారు తక్షణమే విచారణ సలిపి గ్రామాధికారులు క్రింది ప్రభుత్వాధికారులు చేయు అక్రమవసూళ్ళు యీ దుస్థితి [illegible] చూపుట మంచిదని సూచన.

అక్రమవసూళ్ళకు లోబడని [illegible] "[illegible]లు" లేనిచ్చివాని అధిక రకముఖాయము చేయించి కసిదీర్చుకొనుచున్నారు. వీరుభూమిలేనివారిని వేరేబాధలపాలుచేసి లొంగదీయుచున్నారు రైతులకు తమభూములపై వ్రాసిన "షరాలు" సంగతి జమాబంది అయ్యేనంతవరకు తెలియదు. జమాబంది అయ్యేతేదికూడ రైతులకు తెలుపబడదు కాబట్టిరైతు తమపైజరిగిన అక్రమము ప్రభుత్వముతో తెలుపజాలకున్నాడు. ఏలయన రైతునొకవరకు మురాదకైనను, మరొకవంక సమయమునకై చూచియున్న గ్రామాధికారులు పశువులబట్టుట, మరియు చాలా కాలమునుబడి భూమియందు తాబడి [illegible] విజనీతి తెలుసుకొననంతటి స్థితిలోనుండెనను ఏది మర్మర దుఃఖమునకు లోనై దుఃఖించుచున్నాడు

ఒకసారి మాపై తెలిసిరాల్వ్రాసి (౧౨౦౦) వందల రూపాయల ఖాయం చేయించిరి. మేము "అపీలు" చేయ పోగా పైకొక అధికారివచ్చి అసత్యము ఒప్పుకొనెను రూపాయలు మాఫీ యయ్యెను. గాని, పట్వారిగారికి శిక్షయివ్వ నిరాకరించిరి. ఈలాటియవస్థ లెందరో ప్రతివత్సర మనుభవించుచున్నారు. గనుక, ప్రభుత్వమువారు రైతుకోరిన వెంటనే గ్రామాధికారి తమసంతకముతో (షరాల) నకలు యిచ్చునట్లు యేర్పాటుచేసిన తమపై అక్రమము వ్రాసినయెడల కేంద్ర ప్రభుత్వమునకు తెలుపుకొనగలరు.

మరికొన్ని సమయములందు కొంతధనములాగి ప్రభుత్వమునకూడ నష్టపరచుచున్నారు. "షరాలు" యప్పటివప్పుడు బయటబడిన యీలాటివుండకము సాగదు. "షరాల" నకళ్ళు కుతగిన కూలియిచ్చుటకు రైతులు సంతోషముగా వప్పుకొనెదరు. "షరాల" గప్పియుంచుటయందు ప్రభుత్వము రైతు పాడగుచున్నది ఇట్టి పరిస్థితులలో ప్రభుత్వమువారు గ్రామాధికారులు వెంటనే "షరాల" నకళ్ళు రైతులుకోరిన కూలీగైకొని యిచ్చునట్లు యేర్పాటుచేసెదరని నమ్ముచున్నాను.

జమీనుదారులు తాము ప్రభుత్వమునకు చెల్లించు రఖముపై నూటికిపదియో యిరువదియో యింతకంటె ఎక్కువలాభము పొందవలయునని శాసించుచు మాలుజారి రఖము కాలపరిస్థితుల ననుసరించి కొంతతగ్గించుట శ్రేయస్కరము

నేను పైవ్యాసములో వ్రాయబడిన "జమాబంది కర్చులు, పూరకర్చులు మున్నగు" అక్రమములను విముఖులనగుటచే పటేలు పనినుండి తొలగింపబడిన సంగతి పత్రికా పాఠకులకు విదితము వ్యాస విస్తరభీతిచే. మరికొన్ని కారణముల చే యింతటితో విరమించుచున్నాను.

—

పెద్ద గుండవెల్లి

(ఒక విలేఖరి)

రైతుల బాధ

ఈగ్రామము సిద్దిపేట తాలూకాలో చేరినది. ౨౦-౧౦-౪౨ ఫ. మొదలు ౪, ౫ దినముల వరకు ముసురుపెట్టి వునాసచేనులు బొలుపట్టి చాలనష్టము కలిగినది. ఇప్పుడు వరములులేక క్రిమికీటక రోగాదులచే బాగుగా నష్టముకలిగినది. అశ్లేష కార్త్యంతము చెర్వు కుంటలకు కొద్దిపూరం వచ్చుటచే ఇకముందు వర్షముకురియునని యాశచే అదిపైరు పూర్తిగా చేసినారు. కొన్ని కుంటలకు నీరురాక యేమాత్రము పైరు కానులేదు వరిపైరులకూడ తెల్లకొంకర మొదలగు కొన్నిరోగములకు గురియైనవి. అందుచే పంటకు చాలనష్టము కలిగినది ఇదివరలో వచ్చినవిరుచే పంటలు పూర్తిగా ఫలించ నేరవు యెండలు మిక్కిలిగానుండుటచే వునాసపైరులు యెండిపోతున్నవి. ఈ స్థితిని మాచి సాహుకార్లు రైతులకు లాగోడి యివ్వడమును మానివేసినారు. అందుచే రైతులు బహుబాధల పాలగుచున్నారు. సన్ ౧౩౩౯-౪౯-౫౦ సాల్ లో ముస్తకక భూవులు వతాలాబు కోల్లు [illegible] అవుటంవలన ఒకొయివుండి సన్ ౧౩౪౨ సాల్ లో పశువులు భూషణాదులను విక్రయించి సర్కారిపన్నుల చెల్లించినారు ఇకముందు ఖరీపు వ అబికిసులు నెట్లు చెల్లించవలయునో కొ చక మానధులు కొందరు యిట్టిహీనతచే జీవించుటకంటె మేలిలోని ప్రాణముల నెట్లుబాయుదుమా యనెడి చింతలో యున్నారు సన్ ౧౩౫౧ సాల్ లో మాగాం అయికాబ్రస్ మాత్రమే ధరలుతగ్గి అదే సంవత్సరము నాలు పెరుగులనల సర్కారిపన్నుల చెల్లించియుండిరి ఆసంవత్సరము యీగ్రామపు మొత్తము వసూలు ౬-౭ వేలకంటె హెచ్చులేదు. సన్ ౧౩౫౧ సాల్ బందోబస్తులో శేత్వారిరకం సరాసరి ౧౧ ౧౧ వేలవరకు పెరిగెను సన్ ౧౩౫౪ సాల్ రివిజన్ అయినందుచే ౧౪-౧౫ వేల వసూలు అవుచున్నది మీగటి బందోబస్తులో కల్లానగలు ఖ౧కి రు ౪౦ మొదలు రు౧౦౦ వరకుండెను రివిజన్ అయినందుచే ధరలు ఖ౧కి రు ౬౦ నుండి రు ౭౦ వరకు తగ్గినవి. ప్రస్తుతము హెచ్చు విధింపబడినవి ఫసల్ అబిలో ఫసల్ తాబికంటె పంచుదూమాంచు వునూకుటం పన్నులమాత్రమైన పంటలు ఫలించక మాల్గుజారికొరకు వెళ్లక పశువుల మభూములను, ఇండ్లను విక్రయించియో రహను పెట్టియో యితరలను చెల్లించినారు ఇప్పుడు మిగిలినది భార్యాపిల్లలే రైతులు యింతటి దుస్థితిలోనుండగా, వారిని ఈఖ్షాకరక్షయిండి తొలగించుటను మా ఘనవ నిజాం ప్రభువుగారు మొత్తము శేత్వారికఘునకుముందు౧౦కి ౩౩౹-౪౹ చొప్పున బిలాలిహాజ ఖుద్కాస్త మాపియిచ్చినచో రైతులు కృతజ్ఞులగుదురు.

ఆప్పాకి మరమ్మతులు

అప్పాయిచెర్వు, గొల్లకుంటను సర్కారిలో మరమ్మతుకొరకు వర్షముచే వచ్చేనీరు పూర్తిగా నిలువక పోయినట్టి యెంకు కట్టులు పూర్తిగా పైరు చేయుటకుండుటలేదు అందుచే సర్కారికి వ రైతులకు చాలనష్టమున్నది మొకప్పుడు కట్టు కాల్వకు సర్కారినుంచి రు ౭౦ మంజూరుఅయినప్పటికిని చాలనందున రైతులు రు౩౦ ఖర్చుపెట్టి బాగుచేయించినారు. ఈమరమ్మతు వక సంవత్సరముమాత్రమే నిలువగలదు కనుక సర్కారువారు ఈమరమ్మతును మజుబూతుగా చేయించితే సర్కారికి మరియు రైతులకు లాభము. తూముజగ్గలు పోవుటంవలన సర్కారి యింతజాం లేక రైతులు తామే రు ౧౦ ఖర్చుపెట్టి బాగుచేయించినారు.

—

శాత్తాద వైష్ణవ వితంతూవివాహము

(స్వకీయవిలేఖరి)

స్త్రీపునర్వివాహములు అనాచారములని తలంచుసంఘములలో శాత్తాద వైష్ణవ సంఘమొకటి. ఇంతకుపూర్వమిది శాస్త్రదూష్యములును, తాతలనాటినుండి లేవు గాన నాచరణ యోగ్యములు గావనియు చెప్పుచు స్త్రీ పునర్వివాహమును దూషించుచుండినను కాలక్రమేణ నిలియనేక కారణముల నవశ్యాచరణీయములని దేశీయులు గ్రహించుచుండుట యెంతయు శుభావహము.


ఈమధ్యనే శాత్తాద వైష్ణవ కులభూషణులగు శ్రీ పెరంబుదూరు వేంకట నర్సయ్యవకీలు సిరిసిల్ల గారు భగీరథ ప్రయత్నములచే స్వసంఘీయులలో చాలమందికి తమసంఘములో స్త్రీ పునర్వివాహములు జేయుట యుక్తమని నొప్పించి వొప్పించి వారి సంతకముల దీసికొనిరి చివరకు మొన్న శ్రీముఖ నామసంవత్సర శ్రావణ శు ౧౨ శుక్రవారము నాడు సిరిసిల్ల తాలూకాలో చేరిన చీర్లవంచ గ్రామములో విష్ణ్వాలయమునందొక విత తూద్వాహమును జయప్రదముగా నెరవేర్చిరి. వరుడు; కందికట్టుకూరు నివాసియగు ధర్మపురి చొక్కయ్యగారి కుమారుడు నాగయ్యవయస్సు ౧౯ సంవత్సరములు. అవివాహితుడు. వధువు; సిద్ధిపేట తాలూకా చినకోడూరు గ్రామనివాసియగు పరాంకుశం రామకృష్ణయ్య కొమరిత అనంతలక్ష్మి, ప్రస్తుతనివాసము చీర్లవంచ, వధువువయస్సు ౧౦ సంవత్సరములు, వివాహము శుభముహూర్తమున శ్రీసింహాద్రిస్వామి చీర్లవంచ గారి పౌరోహిత్యమున శాస్త్రోక్తముగ సనాతన పద్ధతిని జరిగెను, వివాహమున కయిన వ్యయమునంతయు శ్రీయుతులు వేంకట నర్సయ్యవకీలు పెరంబుదూరు క్రిష్ణయ్య దాచవరం. పాలమాకుల వెంకయ్య మల్యాల గారలే భరించిరి. వీరిసంఘాభిమానమును, సంస్కరణాభిలాషయు స్తుత్యములు. వీరిట్లే యికముందుగూడ నుత్సాహముగా పనిచేసినచో వీరిసంఘములో విరివిగా పునర్వివాహములు జరిగి వీరిసంఘము వృద్ధికివచ్చుననుటలో సందియములేదు. ముఖ్యముగా వెంకటనర్సయ్యగారి యుత్సాహము, కార్యదీక్ష కేర్కొనదగినది వీరి సమర్థతమునకు జీవముబోసి వీరిని దృఢసంకల్పులుగా జేసిన స్వాంయుక్షీలగు టి. రంగకవి చేర్యాలగారు ప్రశంసనీయులు.

వివాహములో పాల్గొనిన స్వములు, ధర్మపురినర్సయ్య, రామకృష్ణయ్య (వీరిద్దరును వరునిపక్షపు బంధువులు) పెరంబుదూరు కృష్ణయ్య దాచవరం, పాలమాకుల వెంకయ్యమల్యాల, కూర్మాచలం ఆంజనేయులు పొత్తూరు, రామకృష్ణయ్య కోళ్లమద్ది, ధర్మపురి నర్సయ్య కటుకూరు పరాంకుశం నంబియ్య చర్లవంచ, పరాంకుశంవెంకయ్య చర్లవంచ, పెరంబుదూరు వెంకట నర్సయ్యవకీలు సిరిసిల్ల (సకుటుంబముగా) పెరంబుదూరు రాంనారాయణ గాలిపల్లి, [illegible] వెంకట నర్సయ్య లింగన్నపేట గారలు వివాహమునందు పాల్గొని యిది నిర్విఘ్నముగా జరుగునట్లుచేసి [illegible] తమ తోడ్పాటుజేసినవారైరి

శ్రీయుతులు నాగంరావు, వెంకటరావు దొరలు సర్వవిధముల సహాయముజేసిరి వీరు ప్రజాహిత కార్యములయందు సుముఖులని వినుచున్నాము వీరు తలచినచో నెట్టివెన్నియో ప్రజోపయోగమైన పనులు నిర్విఘ్నముగా నెరవేరును వీరు స్వదేశక్షేమకరములగు పనులకొనసాగింపు చు [illegible] నమ్మకము దివ్యవాణి వీ వ్యాఖ్యాల స్థిరనివాసము [illegible] వీరిమువ్వరిలో ముఖ్యముగా నాగంరావుగారు సహ [illegible] వినుచున్నాము. బ్రాహ్మణోత్తములగు నాంబయ్యగారు చీర్లవంచలోనే స్త్రీపునర్వివాహము [illegible] చెప్పి తగుసహాయముజేసిరి

పరమేశ్వరుడు వధూవరుల కాయురారోగ్యైశ్వర్యములు పుష్కలముగా నొసంగుగాక! చల్లని నీడన స్త్రీపునర్వివాహములు విరివిగా జరుగుటకై వచ్చుగాక!

—



నిజాంరాష్ట్ర వాణిజ్యము

౧౩౪౧ ఫ.


౧౩౪౧ ఫసలీలో నిజాంరాష్ట్రముయొక్క ఎగుమతి దిగుమతులెట్లుండినది వివరించు ప్రభుత్వ పరిశీలన పుస్తకము మాకు పంపబడినది. ఆపరిశీలనవిషయమై కొంతవ్యాఖ్యానము గావించుటకు ముందు మేమొక మోటను తెలుపవలసియున్నది. పరిశీలన మొదలునుబట్టి చూడగానే ఆపరిశీలనకుముందు ఎగుమతి దిగుమతుల సంఖ్యలనుమాత్రము ఇచ్చునివేదిక ఒకటియుండవలెనని గోచరింపగలదు. అట్టినివేదిక ఏదియు మాకుపంపబడలేదాయెను. ఇట్లే మ. ఘ. వ. నిజాంప్రభుత్వము నందుమాకు నివేదికలను పంపక ప్రభుత్వపరిశీలనలను మాత్రమే పంపుచున్న శాఖలు ఇంకనూ కొన్నిగలవు. ఎట్లోమాకు లెక్కల శాఖవారి నివేదికయు సహకార శాఖవారి నివేదికయు చేరినవి ఇదివరకు ఆర్థశాఖా నివేదిక విషయమునకూడ ఈసంగతినే మేము [illegible] పెట్టియుంటిమి

ఇంక ప్రస్తుతాంశమునకు వచ్చెదము. నివేదన సంవత్సరములో—పరిశీలన సంవత్సరములో ననుటయేమాకు సరియని తలచెదము— వాణిజ్యము అంతకుముందు సంవత్సరము కంటె సుమారు నూటికి ౩౯౪ లెక్కన తగ్గెను. ఆర్థికదుస్థితి—అనగా డబ్బుపుట్టకపోవుట అందువల్ల ధరలు తగ్గుట అనులక్షణములుగల పరిస్థితి— ప్రపంచమునంతయు బాధించినటులే నిజామురాష్ట్రమునుగూడ బాధించి యుండినందువల్ల ఈతగ్గుదల ఫలితమయ్యెను. ఎగుమతులకంటె దిగుమతులు ౩కోట్ల ౨౨ లక్షల ౯౭వేల రూపాయలు హెచ్చుట మనరాష్ట్రమునకు అననుకూల విషయముగ నుండవచ్చును.

కొన్నిముఖ్యమగు వస్తువుల విషయమున ఎగుమతిదిగుమతుల సంఖ్యలు సూచించు విషయములను పరిశీలింతము. మనరాష్ట్రపు ఎగుమతులలో ముఖ్యమైనవి ప్రత్తియు, వేరుసెనగయు. అత్యధికముగా పడిపోయినవి ౧౩౪౦ ఫసలీ లో ౨౫౧౪౦౭౦ మణుగుల ప్రత్తి ఎగుమతి యైనది. నివేదనవత్సరము(౧౩౪౧ఫసలీ)లో ౧౪౧౦౯౭౬ మణుగులది మాత్రమే ఎగుమతిఅయ్యెను. వేరుసెనగల ఎగుమతులు ౯౩౪౧౦౦౦ మణుగులనుండి ౪౦౭౦౦౦౦ మణుగులకుపడెను. ఆముదాలు ౨౪౧౪౯౨౩ మణుగులనుండి ౧౪౯౯౨౫౩ మణుగులకు పడెను. ఈవస్తువులను పండించు రైతులకెట్టి [illegible] ఏర్పడెనో దీనినిబట్టి తెలిసికొనవచ్చును. [illegible] ము ఈవిధముగానుండ వర్తమానము కూడ [illegible] వంటి ఆశకు తావీయక యున్నందువలన వివిధ గ్రామములనుండి భూమిశిస్తురేటును తగ్గించినేగాని బాగుపడజాలమను రైతుల మొరలు మాకు ఒకటివెంబడి నొకటి వచ్చుచున్నవి. మ. ఘ. వ. నిజాంప్రభుత్వమువారు కరుణామయులన్న సంగతి పూర్వపు బరాయిందాలుమాఫీలవలన స్పష్టమైనదేగనుక యిపుడును వారు రైతులస్థితిపై జాలిగొని వారి నుద్ధరించుటకు వారిభారమును తగ్గించు యత్నము ఆలసింపక చేసెదరని నమ్ముచున్నాము. పైజెప్పిన వస్తువుల విషయమున మాత్రమేగాక ధాన్యములన్నిటి విషయమునగూడ ధరలు లోపించినందువలన రైతుకు భారము ఎక్కువైనది.

ఎగుమతులలో హెచ్చిన వస్తువులవిషయముచూచి సంతోషింపదగినదొకటి కలదు. ఈరాష్ట్రమందు మిల్లులలో తయారైన గుడ్డల ఎగుమతులు ౧౩౪౦ఫ. లో రూ ౯౦౦౦ ల విలువగల్గియుండినవి ఇపుడు ఒకలక్ష ౪౨వేల వరకు హెచ్చినవి. రాష్ట్రమందు చేతితో తయారుచేయబడిన గుడ్డలు నివేదన సంవత్సరములో ౧౯ లక్షల ౪౫వేల రూపాయిల విలువగల్గియుండ పూర్వము ౭ లక్షల ౪౪ వేలు మాత్రమే యుండెను. అదేవిధముగ నూనెమొదలగునట్టి చముకు ఎగుమతులు ౧౩౪౦ఫ. లో ౩౧ లక్షల ౭౯ వే నుండి ౧౩౪౧ లో ౩౩ లక్షల ౪౬ వేలకు పెరిగెను. ఇట్లు ఈసంవత్సరములో వస్త్రపరిశ్రమయు, నూనె సంబంధమగు పరిశ్రమయు వృద్ధిగాంచుట గర్వింపదగిన విషయమే.

వస్త్రముల విషయమున ఎగుమతి దిగుమతులను రెంటిని పోల్చిచూచినను మనరాష్ట్రమునకు అనుకూలముగనే యున్నది మిల్లుగుడ్డల ఎగుమతుల విలువలో పూర్వముకంటె నివేదన వత్సరములో నూటికి ౨౭౪౦ వంతున ఎక్కువగా దిగుమతులు నూటికి సుమారు ౭ వంతున మాత్రమే ఎక్కువయ్యెను. చేతిపనులవలన తయారగు వస్త్రముల విషయములో ఎగుమతులు నూటికి ౧౨౯ వంతున హెచ్చగా దిగుమతులు ౧౦౦కి ౪౧ వంతున మాత్రమే హెచ్చెను. ఈఅంకెలలో మ. ఘ. వ. నిజాంరాష్ట్రమందు ప్రభుత్వవాణిజ్య పారిశ్రామికశాఖవారు యింతవరకును చేసిన అభివృద్ధి ప్రయత్నముల ఫలమును కొంతవరకు కనుగొనవచ్చును.



రాజారావు రంభా ఫర్మాను

చాలకాలమునుండి జరుగుచున్న రాజారావ్ రాంభా వ్యవహారమును పరిష్కరించుచు మ. ఘ. వ. నిజాంప్రభువు గారొక ఫర్మాను జారీచేసినారు. అతియత్ కమిటీయు అధ్యక్షుడును చెప్పినట్లు వారకు రాక్క పెద్దకూతురగు రాణి గజరాబాయికి నూటికి ౫ వంతున కప్పముకట్టు షరతుపై మంజూరి చేయబడినదని ఫర్మాను తెల్పుచున్నది. ఆసెంచెల్లి రాణి తారాబాయి కోర్టుఆఫ్ వార్డ్సులో నిలువగా యుంచబడిన డబ్బునుండి వివాహమునకై రూ ౧౦౦౦౦ లను పొందవలెను, తారాబాయి పెట్టిన పునర్విమర్శన దరఖాస్తుపోయినవనం దులో నవాబ్ మీర్జా యార్జంగుబహదర్ గారును, నవాబ్ అఖిల్ యార్జంగు బహదర్ గారును కూడిన ప్రత్యేక అతియాత్ కమిటీయొక్క విచారణకు వచ్చియుండిన సంగతి తెలిసినదే

వార్షికోత్సవము

స్థానిక సనాతనధర్మ సభ వార్షికోత్సవము దసరాతరువాత జరుగుననియు, హిందూదేశమందలి వివిధ ప్రాంతముల నుండి పండితులు పిలిపింపబడుదురనియు తెలియవచ్చినది

వినోదము

హైదరాబాదు నాటక కళాభ్యుదయ సమితివారు "నవజ్యోతి (నయీరోష్నీ) యను నాటకమును కొలదిదినములలోనే ప్రదర్శించెదరట

రెడ్డివిద్యాలయములో ప్రదర్శనము

౧౭ వ అబాన్ నాడు రెడ్డి విద్యాలయ [illegible] పాలుపంచు ఫలములయొక్కయు, పక్వాన్నముల యొక్కయు ప్రదర్శనము ,అంజుమనె ఖవాతె దక్కన్ పక్షమున జరుగునట

జాగీర్దారుకు ఋణము

మెహిదీఆలీఖాను జాగీర్దారుగారికి ప్రభుత్వము కోర్టు ఆఫ్ వార్డ్సు శాఖనుండి ఒక లక్ష రూపాయిల ఋణము నొసంగుటకు మహారాజా బహద్దురుగారి యనుమతి లభించినది.

ఉద్యోగ విషయములు

షౌకత్ అలీయార్ ఖాను గారు నవాబు బసాలతజంగుగారికి ప్రయివేటు సెక్రటరీగా నుండుటకై మహారాజా బహద్దురుగా రనుమతించిరి

నవాబు రసూల్‌యార్జంగు బహద్దురుగారికి [illegible] వేతనము పై తొలగింపబడిన దినమునుండి (౧౫ వ ఖుర్దాదు ౧౩౪౨ ఫ) నెలకు ౭౫౦ రూపాయలు ఉపకారవేతనముగా నిచ్చునట్లు మహారాజాబహద్దురు రాజ్ఞయిచ్చిరి

ఇప్పటినుండి డిస్ట్రిక్ట్ ఆఫీసర్లను (మదద్గారు తాలూకాదార్లను) పూర్వమువలెనే "మదద్గారు తాలూకాదారు" [illegible] ప్రభుత్వపుటాజ్ఞ యాయినది.

ముల్కీలకు జయము

“హైదరాబాదు బులెటిను”

౧౯౩౩ సెప్టెంబరు ౨౦ వ తేదీనాటి ప్రధానవ్యాసస్థానమున “హైదరాబాదు బులెటిను” పత్రిక “ముల్కీలకు జయము” అను శీర్షిక క్రింద ఈక్రిందివిధముగ వ్యాఖ్యానించుచున్నది.

“మహాఘనత వహించిన నిజాం ప్రభుత్వ కార్యనిర్వాహక వర్గాధ్యక్షులవారు గైరుముల్కీలను ఇకమీదట సర్కారు కొలువులలో చేర్చుకొనరాదని అనుగ్రహముతో ఆజ్ఞగావించినారని తెలిసికొని సంతసించుచున్నాము. విశేషములు తెలియవచ్చుటలేదు. ఆయాజ్ఞను అమలుపరచవలసిన నిర్బంధము లేనిసందర్భములేవియో, ఏతేదీనుండి ఆజ్ఞ అమలుకవచ్చునో చెప్పుటకన్నము. స్థానికప్రజలలో ఎవరైననేమి ఈవార్తను వినిమాత్రము తప్పక సంతోషము పొందగలరు. ఇండియాలో తక్కినరాష్ట్రములు సంస్థానములు — వీటికంటెనే హైదరాబాదుకు తాని స్వంతసమస్యలు తక్కినవాటికంటె కొంతగనో గొప్పగనో, ముఖ్యతరములుగ నుండుట ఆశ్చర్యమును గొలుపజాలదు. అయితే ఈసమస్యలన్నిటిలో ముఖ్యతమమైనది ముల్కీ-గైరుముల్కీ సమస్యయని మా యభిప్రాయము—మేమీ యభిప్రాయమును పలుమారులు ఈస్థలమందు వివరించియుంటిమి. అదేమిచిత్రమో—అవిషయమై ప్రస్తుతము మరియేవిచారణగాని అనవసరమా—పోయిన ౧౫ ఏండ్లలో హైదరాబాదు నందుచుండిన అభివృద్ధితోబాటు ముల్కీసమస్యయు వికసించుచున్నది. హిందువులు, ముసల్మానులు, పార్సీలు, క్రైస్తవులు, ఇన్నిమాటలేల, తమతాతల ముత్తాతల కాలము నాటినుండి ఈ సంస్థానము శాశ్వతనివాసముగా గలిగి తమప్రభువునకు తమసంస్థానమునకును తమచేతనైనంత సేవకేసిన మ. ఘ. వ. ప్రభువుగారి ప్రజలు తమన్యాయ హైదరాబాదీయుల సహజముగు హక్కులు కావలెననియు నెరవేర్పబడుచున్నవనియు, ముల్కీలకుబదులు బయటివారినే గ్రహించుచున్నారనియు మొత్తుకొనుచున్నారు. విశేషజ్ఞానము, లేక సాంకేతికజ్ఞానము తత్సంబంధమగు అనుభవము అవసరమగు కొలువులకు ప్రభుత్వము గైరుముల్కీలను కుదుర్చుకొనజాలని సందర్భములు అప్పుడప్పుడు ఉండవచ్చునని మేమే ఒప్పుకొనుచున్నాము. మరియేమాత్రమో పేర్కొనగా పరిశీలనమైన విదేశీయులతో సమానార్హతగల రాష్ట్రీయులను అదనుపకుండుటయే.

ఈ బులెటిను దీని ఒకసారిచూచినచో ఈరాష్ట్రీయులను పట్టి సందర్భములు బోధపడగలవు. మరి ఈమధ్య కొన్ని ప్రభుత్వశాఖలవారు విదేశీయులను దిగుమతి చేయదలచిన రెండు సందర్భములు వచ్చినవి. అట్లు చేయుటకు న్యాయము ఎంతమాత్రము కనుపించలేదు. అందుకు ఆవిషయమును మ. ఘ. వ. ప్రభువుగారి దృష్టికి తెచ్చినపిమ్మటనే ఆకార్యము ఖండితముగా నిరోధింపబడెను.

“గైరుముల్కీలను సర్కారు కొలువులలో చేర్చుకొనరాదను నిజమే, అయినను కార్యనిర్వాహక వర్గాధ్యక్షులవారి ఆజ్ఞ మ. ఘ. వ. ప్రభువుగారి యాజ్ఞకంటె మించిగతి పట్టునని నమ్మకమేమి గనుక? గైరుముల్కీలను నియమింపక ప్రోత్సహించుట తమకిష్టములేదని ప్రభువుగారు రిజిష్టరు ఎన్నియో ఫర్మానులను అఫర్మానులను ఇచ్చియుండిరి పరిపాలనాయంత్రమందలి వివిధశాఖలవారు ఆసమర్థలోకం ఉల్లంఘనముతోనే చరించినారు ఇప్పుడు కార్యనిర్వాహక వర్గాధ్యక్షులవారు అటువంటి యాజ్ఞ నిచ్చుటచేత ఆ సంగతిని దానిని తప్పించుకొనుటకు సందుపు లేకుండజేయుట అవసరము. అధికమున్న శాఖాధికారులు మాడినట్లు ప్రజలు నిర్లక్ష్యభావముతో ఉల్లంఘించుట కుదురదన్నట్లు వ్యవహరించు కఠినచర్యగైకొన వలసిన నిర్భాగ్యత ఆయాశాఖలపై కలదని మా అభిప్రాయము ఇప్పటికిని ఎప్పటికినేని హైదరాబాదు ముల్కీలకు న్యాయము జరుగకపోదు. వారివిషయమైన ఫర్మానులను కార్యనిర్వాహక వర్గాధ్యక్షులు ఆజ్ఞలను జరిగినట్లు ప్రకటించిరంట నేవివిధ ప్రభుత్వశాఖలకు పద్ధతులు ఉల్లంఘించుటవలన ఆగ్రహము కలుగునని వారలనే తెలియజేయగలరని మేమువినయముతో సూచించుచున్నాము. అంతవరకు తమ న్యాయసమ్మతమగు అవసరములు తీరునని ముల్కీలు అనుకొనజాలరు.”

నిజాంసాగరు కట్ట పూర్తిఅగుట

మ. ఘ. వ. నిజాం ప్రభుత్వమువారు ఈమధ్యనే సుమారు ౪ కోట్ల రూపాయలను ఖర్చుచేసి ప్రపంచమందలి పెద్దచెరువులలో నొకదానిని పూర్తిచేసినారు. అది మంజీరానదికడ్డముగా కట్టబడినది. మంజీరానది గోదావరియొక్క ఉపనదులలో నొకటి. ఆచెరువు సుమారు ౬౦ చదరపుమైళ్లు గల్గి ౯౬ మైళ్లు వ్యాపించియుండు పెద్దకాలువల మూలమునను వాని శాఖల మూలమునను ౨౦౦ మైళ్ల వ్యాప్తిగల చిన్నకాల్వల మూలమునను ౧౦౦౦ చదరపు మైళ్లకంటె ఎక్కువ భూమికి నీరు పారింపగలదు. అట్టి ౩ లక్షల ఎకరాల భూమిలో ౧౨౫౦౦౦ ఎకరాల భూమికి మాత్రమే నీరు అందజేయబడును. ఈ పెద్దకట్టయందు కుడి, ఎడమ, మధ్య—అని మూడుభాగములున్నవి. అందులో మధ్యభాగము సుమారు ౨ మైళ్ళ పొడవుగల్గి పైన ౧౫ అడుగుల వెడల్పుగల్గి యున్నది. తర్వాత ఈకట్టలో ౪౦ అడుగుల వెడల్పును ౧౫ అడుగుల ఎత్తున్నుగల ప్రవాహద్వారములు ౨౭ గలవు. వీటితలుపులు ౧౨ టన్నుల బరువుగల్గి కప్పీలపై ఒకప్రక్క బరువులతో వ్రేలాడుచుండును. నీరు తీసికొనిపోవు కాల్వలలో ప్రధానమైనది ప్రధానమైన కట్టనుండి సుమారు ఒకమైలు దూరమునను న్న నీటి ఆధారము నుండి నీటిని గైకొనును. ఈ ఆధారమునకు ౧౨ కాలువ రంధ్రములు గలవు. అతి ప్రధానమైన కాలువ ౯౦ మైళ్ల పొడవున్నది. దీని పొడవును కాల్వలకేమి, వంతెనలకేమి ౮౦ లక్షల రూపాయలు ఖర్చైనవి.

ఈచెరువు కట్టుటకై ఒకొక్కప్పుడు ౨౦౦౦౦ మంది పనివాండ్రు ౩ పెద్ద శిబిరములలో నివసించుచు పనిచేయవలసి వచ్చెను. కావలసిన సామగ్రిని గొనితెచ్చుటకు ౬౧ మైళ్లనిడుపు రైలుమార్గము వేయబడెను. ఇంతేగాక యలెక్ట్రీ, పంపులు, మొదలగు అవసరపు ఏర్పాట్లు చేయబడెను.

మ. ఘ. వ. నిజాం ప్రభుత్వమువారిపుడు తుంగభద్రా ప్రాజెక్టును పూనుకొనుచున్నారు. దీనికి ౯ కోట్ల రూపాయలు అనగా నిజాంసాగరు ప్రాజెక్టును పట్టినఖర్చుకంటె రెండింతలు పట్టును. ఇదియే పూర్తియగుచో ప్రపంచమందున్న ప్రాజెక్టులకంటె చాల గొప్పదిగను ఇండియాలో మెట్టూరు ప్రాజెక్టు తర్వాతిదిగను ఉండును. దానినుండి ౨౧౫ మైళ్ల పెద్దకాలువలును చిన్నకాల్వలును ౩౫౦౦ మైళ్ల నీరుగొనిపోవు కాల్వలును చేరి ౧౯ లక్షల ఎకరాల భూమికి నీరు పారింపజేయనగును.

సవరణలు

౧. గత సంచికయందలి సంపాదకీయ వ్యాసమున ౪ వ పేరాలో “ప్రకృతము వీరి విద్యా ప్రభుత్వకాలములో ....చర్చనీయము కాదు.” అను వాక్యము తర్వాత “ప్రజల యుద్దేశ్యమునకు వ్యతిరిక్తముగా విదేశీయులుద్యోగముపై యుద్యోగకాలముగడువు పూర్తియైనను ఇంకను నుండవలయునా లేదాయను విషయము చర్చనీయము” అనువాక్యమును చేర్చి అతర్వాత “ఈసమస్య పరిపాలనా...... చెప్పవచ్చును.” అనువాక్యమును చేర్చియుండవలసినది పాఠకులు లుప్తమైన దానిని గ్రహింతురుగాక.

౨. ఆదే సంచికలో సంస్కృత విద్యార్థిస్థితియను శీర్షిక క్రింద “నేను తిరుపతి కళాశాలలో రెండు సంవత్సరములు ....చదివి యున్నాను” అనిగలదు. పాఠకులు పండ్రెండు సంవత్సరములని దిద్దుకొనవలెను.

గో. స. సం

మా చందాదారులకు విజ్ఞప్తి

ఈక్రింద నుదహరింపబడిన నంబర్లుగల చందాదారులు ఈ ౭వ సంవత్సరము మొహరునెల ౧౩౪౨ ఫ. నుండి ప్రారంభముగా తమతమ చందాలను మనియార్డరుద్వారా పంపుటకై ప్రార్థింపబడుచున్నారు. ఆయా నెంబర్లు తమకుచేరు పత్రికలపైన అడ్రసునందుగలవు. చందా విరమించుకొన ఇష్టముగలవారు వెంటనే కార్యాలయమునకు తెలుపగలరు. ఏవిధమగు జవాబురాకున్న పత్రికను వి. పి. మూలముగా పంపుచున్నాము. అనుగ్రహించి చందాలను చెల్లించ ప్రార్థన.

వ్యవస్థాపకుడు.

తేది ౧ మొహరు ౧౩౪౨ నుండి

౮౧	౨౫౪	౩౭౬	౪౧౮	౪౩౯	౫౭౪
౮౬	౩౩౩	౩౭౮	౪౨౧	౪౪౮	౬౦౬
౧౫౦	౩౮౧	౩౯౦	౪౨౩	౫౪౩	౬౧౮
౧౭౧	౩౮౪	౪౦౦	౪౨౫	౫౮౦	౬౩౯
౧౭౮	౩౮౬	౪౦౨	౪౨౩	౫౮౧	౮౦౮
౨౦౭	౩౭౪	౪౧౦	౪౩౨	౫౮౨	

ఆంధ్రసారస్వతాభిమానుల కొకమనవి

9-9-33

నిజాంరాష్ట్రమున నల్లగొండ తాలూకాకుచేరిన కనగల్లు అనునొక గ్రామమునకు పూర్వమునుండియు మరింగంటివారను వైష్ణవులా గ్రామమున నివసించుచున్నారు అవకాశమువారికి అపూర్వముగానున్నారు. నాకు స్వయముగ చాలకాలమునుండి వారికుటుంబముతో పరిచయము. కొలది దినముల క్రిందట వారింటగల కొన్ని అముద్రిత ప్రబంధములను చూచుట నాకు తటస్థించినది వారి పూర్వీకులే ఆప్రబంధములను రచియించినట్లు తెలిసినది. వారు అతిరిక్తదశ యందుండుట అట్టి అమూల్య గ్రంథములను ఇంతవరకును ప్రకటింప జాలకుండిరి వారి వంశవృక్షమున బట్టిచూడ అందొక కవినాలుగువందల సంవత్సరముల క్రితమువాడని తెల్లమగుచున్నది అతడుతన ప్రబంధమునందొకదాని యందిట్లు చెప్పినాడు

ఉ॥ వరవందారుజనావళీహృదయ సద్వ్యాంధార్ధకృత్ వేంకటే
శ్వర సంపూర్ణకృపాసుధామిళిత తీక్ష్ణామాధురీవాగలి
స్ఫురితైకైకదిన ప్రబంధరచనానూత్నజ్ఞ్యవ శ్రీకుడన్
నరనాగాశ్వనృపాళ సభ్యగణితుండౌ శింగరాచార్యుడన్

ఈకవితాను రచియించిన కొన్ని ప్రబంధముల పేర్లు క్రింది పద్యమున పేర్కొనినాడు —

౧ సీ॥ పిన్నలుతొమ్మిదియేండ్ల వరదరాజస్తుతి
శ్రీరంగశతకంబు జెప్పినావు
పదియేండ్లవాడును బహుచమత్కృతులచే
చిత్రకలాంఛనవిధి జెప్పినావు
పదునొకండగు నేండ్ల దేవకీనందన
శతకంబు ప్రబంధమున గాంచినావు
పదునొకండగు నేండ్ల వత్సరంబుల జెప్ప
శతసంఖ్యయు తెల్గుజేసినావు

గీ॥ రమణ పదమూడునేండ్లను శ్రీకృష్ణ
చరిత మెల్లను లెయ్య సంక్షేపమొనర
నాంధ్రభాషనుజదివించి తౌరభువిలో
శబ్దశాసన బిరుదాంక శాలివగుచు.

౨ గీ॥ పదునపదార్లుపరిహేము వత్సరముల
కరసకవితాష్టభాషా విశేషకృతుల
పరణుతేర్పడనాటక శాస్త్రమెల్ల
గరిమరచియించితివిగాదె కవులుమెచ్చ

౩ గీ॥ అనఘుప్రేమాభిరామ ధనాభిరామ
కావ్యములసారార్థలు గడలకొనగ
రిపగొలగజేసితివికవి నృపసుతెన్న
పూనిషోడశ వత్సరంబుననే మొదల.

౪ క॥ నల, యాదవ, రఘు, పాండవ,
సలలిత లీలాకావ్య సంక్షేపకృతుల్
ఎలమిదశ సప్తహాయనము
వలవముకాలంబునందు నతిమహనొక్తి

౫ సీ॥ వనరపన్నెనమిది వత్సరంబులవాడు
నక అలంకార సంగ్రహంబు
రాకాసుధాపూర్ణ రసపుష్పగుచ్ఛంబు
ఆంధ్రభాషాభూష ణాఖ్యకృతులు
రిరవిగారచియించి వెలయుపందొమ్మిది
హాయనంబులవాడు అఖిలశబ్ద
రత్నకరంబును రత్నములకునుహీరమైన
ప్రవర్ణ్యపార్ధ్వివ కళలుదారు

సీ॥ విలసిలగావించి తిరువనంతదాసా
భువనింపార్యు విరతశ్లేష్యముల్యు
నిజకీర్తిబుధిపురజనపాలకీర్తి
శింగరాచార్య కవిరాయ శ్రీనివేదురు

ఈకవి కద్యమున నిట్లు చెప్పినాడు:—

„ఇతిశ్రీకర్పరాచల అభ్యన్నసింహావతార వేంకటేశ్వర చరణకమలబద్ధ కశైశ్వర్య ఆధునీభ్రపన్న కేతసారకృత, 'దశరథరాజ నందనచరిత్ర' నిరోష్ఠ్యాది సంకీర్ణ ప్రబంధనిర్మాణపారీణ మాద్గల్య గోత్రపవిత్ర తిరుమల వేంకటాచార్యపుత్ర, తిరువేంగ డాచార్యపౌత్ర, శతఘంటావధాన, మరింగంటి, శింగరాచార్య ప్రణీతంబైన ...

ఈకవి కృతవింశతి గ్రంథములలో క్రింద పేర్కొనబడిన ఆరు గ్రంధలు మాత్రమే దొరికినవి.—

౧. „చిలుకపడిగెరేవు చేరణము" (౬ అశ్వాసములు తాళపత్ర ప్రతి కృష్ణదేవల ఆంధ్రభాషా నిలయమున కలవు)
౨. „శ్రీకృష్ణ శతానందీయము" (తాళపత్రప్రతి)
౩. „శ్రీకృష్ణతులాభారము" (ద్విపద) తాళపత్రప్రతి
౪. „పద్మ ఏకవ్యకాభ్యుదయము" (౩ అశ్వాసముల ప్రబంధము)
౫. „రతిమన్మథాభ్యుదయము" (౩ అశ్వాసముల ప్రబంధము
౬. „రామాభ్యుదయము" (ప్రబంధము),

పైగ్రంథముల నన్నింటిని సవిధిగ నిష్పక్షపాతదృష్టితో పరిశీలించుట నా కంటవ శక్తి కుండగదు సాహసంబెయగు. మన నిజాము రాష్ట్రమున పూర్వమిట్టి కవులెందరో నడిచిర సుచారిత్రకా నిదర్శనము లనేకము లగపడుచున్నవి, వారు రచించిన ఉత్తమ గ్రంథములేవియును మన కగపడుటలేదు. పైన పేర్కొనబడిన కవి స్వల్పవయసునందే ఇట్టి ఉత్తమ గ్రంథములను రచించుట చాలగొప్ప కవియనియే తోచుచున్నది. కొందఱ ధనికులగు విద్యాభిమానులు. ఇట్టిఅమూల్య గ్రంథములను ప్రకటనారూపమునకు దెచ్చి ఆంధ్రసారస్వతమును పోషించెదరని ఆశించుచున్నాను.

బొడ్డుపల్లి-వేంకటరామరావు

దేశీయ సంస్థానములు

[రాజకీయ విద్యార్థి]

భారతదేశము రాజకీయముగా నాలుగు భాగములుగ పరిగణింప వచ్చును. (౧) బ్రిటిషు యిండియా, (౨) దేశీయసంస్థానములు, (౩) ఫ్రెంచివారు పాలించుభాగములు, (౪) పోర్చుగీసువారు పాలించు భాగములు. ఫ్రెంచి, పోర్చుగీసులచే పరిపాలింపబడు భాగములు మిగులకొలది. రెండుభాగములును ౧౮౩౪ చదరపుమైళ్లు వైశాల్యమును, ౯౦౦౦౦౦ జనసంఖ్యను కలిగియున్నవి. భారతదేశముయొక్క వైశాల్యమును గమనించిన మన మీచిన్న భాగముల విషయమును వదలిన మనకిబ్బంది ఏమియు లేదు. మన ప్రస్తుత విషయమునకు మొదటి రెండుభాగములనే గైకొని గమనింతము.

బ్రిటీషుహిందూస్థానము, రాష్ట్రములుగ విభజింపబడినను, రాజకీయముగా నదియొక అధికారముక్రింద నేయున్నది. ఈ రాష్ట్రములు రానురాను. రాష్ట్రీయస్వపరిపాలన బడయుచున్నవి. కాని దేశీయసంస్థానములు రాజకీయముగా యొకసై అధికారమునకు లోబడియున్నను యొక అధికారముచే పరిపాలింపబడు చుండుటలేదు. ప్రతిసంస్థానము ప్రత్యేకముగా పరిపాలంపబడుచు ఒకటికొకటి సంబంధము లేకుండనున్నవి. వీనికిగల పరస్పరసంబంధముల బాధ్యత బ్రిటిషుప్రభుత్వము వారు వహించెదరు, మొన్న మొన్ననే, దేశీయసంస్థానాధికారులకు ఒకస్థలమునందు సమావేశమై అమకందరికి సంబంధించిన విషయములను చర్చించుచున్నందులకును, కష్టములునివారించు నందులకు తగిన చర్యగైకొను నందులకును ఆజ్ఞయొసగబడినది. ఇంతకు మించిన పరస్పర సంబంధము వారికేమియు లేదు. వీనికి కొన్ని పోలికలు గలవు. ఇవి అన్నియును నిరంకుశ ప్రభువులచే పరిపాలింపబడుచున్నవి అన్నియు బ్రిటిషుప్రభుత్వము నకు లోబడియుండును. దేశీయసంస్థానములు అనునది రాజకీయముగా నొకటిగా అవిసంస్థానముల సమూహము వీనియందు చిన్నవి పెద్దవి కూడ గలవు.

దేశీయసంస్థానములు ఒక స్థలమందు లేక భారతదేశమందంతయును వ్యాపించి ఎన్నియో బ్రిటిషుహిందూస్థానముచే చుట్టబడియున్నవి. ఎన్నియో సంస్థానములు బ్రిటిషుహిందూస్థానముచే చుట్టబడియుండి వర్తకముకై ఇతర దేశములతో సంబంధమునకై బ్రిటిషుహిందూస్థానముపై ఆధారపడియున్నవి. బ్రిటిషుహిందూస్థానములో యొక భాగమునుండి ఇంకొక భాగమునకు పోవలయునని తలచిన ఏదోయొక దేశీయసంస్థానము దాని యందు దాటకపోవడము చాలఅరుదు. దేశీయసంస్థానములను బ్రిటిషుహిందూస్థానమునకును [illegible] శారీరకసంబంధ ముండుట చాలా ముఖ్యము. దీని [illegible] మేమనగా, బ్రిటిషు హిందూస్థానముయొక్క [illegible], రాజకీయమార్పు [illegible] సంస్థానములయందు [illegible] కాపున ఈ రెండు రాజకీయ

మేగాకొంత చేరుగనున్నను, భూగోళముగను ఆర్థికముగను ఒకటియేయని చెప్పవచ్చును.

విజ్ఞానము, మతమునందు సాంఘికసమస్యలయందు గూడా దేశీయసంస్థానములును బ్రిటిషుహిందూస్థానమును ఒకటియే. బ్రిటిషుహిందూస్థానమందు హిందూ మసల్మానుల అంతర్భేదము లున్న, దేశీయసంస్థానములయందుగూడా కలవు బ్రిటిషుహిందూస్థానములయందున్న సాంఘికమురాచారములు దేశీయసంస్థానములయందుగూడ గలవు. అస్పృశ్యత బ్రిటిషుసంస్థానమందే గాక, దేశీయసంస్థానములయందు గలదు. హరిజనసమస్య బ్రిటిషుహిందూస్థానమున కెంతముఖ్యమో దేశీయసంస్థానములయందుగూడా అదేవిధము. రాజకీయముగా మాత్రమే భారతదేశముయొక్క ఈ రెండుభాగములు విభజింపబడియున్నవి,

౨

దేశీయ సంస్థానములన్నియు మిశ్రమముగా, ౫౯౮,౧౩౫ చదరపు మైళ్లు వైశాల్యము గలవి: వైశాల్యమునందు, బర్మాను పరిగణింపనిచో, భారతదేశమంతటియొక్క మూడవభాగము జనసంఖ్యయందు ఐదవభాగము గలవిగా నున్నవి. ఇవి భారతదేశమందున్ని ప్రాంతములందు ప్రబలియుండి వివిధమైన ప్రకృతిభేదములు గలిగియున్నవి.

దేశీయసంస్థానములు కొన్ని ప్రకృతిచే కొన్ని భాగములుగా విభజింపబడుచున్నవి.

దేశీయసంస్థానములసంఖ్య భారత ప్రచురణానుసారముగా, ౫౬౩ను, బట్లరుకమిటీ రిపోర్టు ప్రకారముగా ౫౬౨.వీటికన్నిటికి దేశీయసంస్థానములను నామము లున్నప్పటికి వైశాల్యమునందును, అధికారమునందును ఎంతయో భేదము గలదు. కొన్నిటియందు లక్షలకొలది జనసంఖ్యయున్న కొన్ని ఒకవంద జనసంఖ్యతో సంతృప్తిజెందుచున్నవి. కొన్నిటికి వార్షిక ఆదాయము కోట్లకొలదిగనుండ కొన్నిటికి నూరురూపాయిలకంటెను తక్కువసంవత్సరమునకాదాయము గలదు.కొన్నిటికి సంపూర్ణన్యాయాధికారములుండ, కొన్నిటిని మిగులకొలది ప్రభుత్వాధికారములు గలవు.

కొన్ని ప్రజాస్వామికసంస్థలు నెలకొల్పుటయందెంతయో అభివృద్ధిజెందియుండ, కొన్ని సంపూర్ణ నిరంకుశత్వముచే పరిపాలింపబడుచున్నవి. వీటికన్నిటికుండు పోలిక ఏమనగా నవిఅన్నియును బ్రిటిషు హిందూస్థానమునకుజెందిన చట్టములచే పరిపాలింపబడుటలేదు.

దేశీయ సంస్థానములు, ఆశ్చర్యముగలుగజేయునటువంటివి ఎన్నియోవిధములుగ నుండుటచే శాస్త్రపూర్వకముగా వాటిని విభజించుట అసాధ్యము. ప్రస్తుతమది అధికార సూచకముగా ఈ క్రింద నుదహరింపబడిన విధముగ విభజింపబడియున్నవి.

౧ నరేంద్రమండలి (Chamber of Princes)యందు తమఅధీనులు సభ్యులుగానుండునం

స్థానములు• వీటియొక్క సంఖ్య ప్రస్తుతము ౧౭౮ ఇవి ౫౧౮,౫౮౬ వైశాల్యమును, ౫౫౭,౫౪౭, ౧౫౬ జనసంఖ్య గలిగియున్నవి. ఇవిఅన్నియును సాల్యూటు(Salute)బొందు సంస్థానములు: వానిని ఆంగ్లభాషయందు (Salute states) (వీటి వార్షిక ఆదాయము ౪౨౬కోట్లరూపాయిలు) అనియెదరు. ఇంకను పది సాల్యూటు (Salute) బొందు సంస్థానములకు ప్రత్యేక ప్రాతినిధ్యము నరేంద్రమండలియందు బొందుటకధికారమొసంబడలేదు.

౨ నరేంద్రమండలియందు తమచే యెన్నుకోబడిన ౧౨ గురు ప్రతినిధులు గలిగిన సంస్థానములు. వీటిసంఖ్య ౧౨౭. ౭౬, ౮౪౬ చదరపుమైళ్ల వైశాల్యమును ౮౦౪౧౧౪ జనసంఖ్యయు, ౨౮౫ కోట్ల వార్షికఆదాయము కలవిగానున్నవి.

3 నరేంద్రమండలి Chamber of Princes) యందు ప్రాతినిధ్యము బొందని సంస్థానములు జాగీర్లు. వీటిసంఖ్య ౩౨౭ వైశాల్యత ౬౪౦౬ చదరపుమైళ్లు జనసంఖ్య ౮౦౧౬౭౪. ఆదాయము ౭౪ కోట్లరూపాయలు.

ఈవిధమైనవిభాగములుఆచరణరూపకముగా అంతముఖ్యమైనవిగా లేవు. నరేంద్రమండలికి Chamber cf PrinCe) ప్రాతినిధ్యము గలుగజేయు అవకాశముదప్ప వేరేలాభ మీభాగముతో నేమియు కలుగుటలేదు. ఇంతకముందు గావింపబడిన విభాగముల విధముగనే ఇదిగూడా ఆసమంజసముగా నున్నది. సర్ చార్లెసుమెట్ కాల్ఫ (S r Charles Met Colfe) ఈ విభాగముగావింప ప్రయత్నించిన వారిలో ప్రథముడు వీరుదేశీయ సంస్థానములన్నిటిని " ఒడంబడిక సంస్థానములు (Trealy States)యనియు, సనదుస్థానము (Sanad) లను రెండుభాగములుగ విభజించిరి. ఈ విభాగమునే డల్హౌజీప్రభువు (Lord La honsy) గారుగూడా ననుసరించిరి. కాని పరిపాలన కంపెని పరాహ్యమునుండి బ్రిటిషు కిరీట (British Crewn) మునకు మార్పుజడిన పిదప ఇండియా ప్రభుత్వమువారిచే ఈ రెండుభాగములకు జెందిన సంస్థానాధీశులను సమానదృష్టితో జూచిరి. ఇదిగాకయే కొన్ని సనదుసంస్థానములు మొదటతరగతి సంస్థానముల యొక్క స్థితికి దేబడి ఎన్నియో పెద్దసంస్థానములు చిల్లరదృష్టితో గాంచబడెను. ఈవిషయమును కొందరు పెద్ద సంస్థానములు చిల్లరదృష్టితో గాంచబడెను ఈవిషయముకొందరు పెద్దసంస్థానాధీశులకు అసంతృప్తి కలుగజేసినది. ప్రస్తుతము ఈవిభాగమును ననుసరించినచో పెద్దస్థితికి తీసుకరాబడిన సనదుసంస్థానముల'వారు సమ్మతి పడరు గావున విభాగము నంగీకరించుట ప్రస్తుత సమయములో సమంజసముగానుండదు.

ప్రస్తుతవిషయములు ముఖ్యముగా సమాఖ్య (Federation)కు అనుకూలమగునట్లుగా విభాగముగావించుట రాజ్యాంగవేత్తలకొక ముఖ్యమైనప్రశ్న.

— —

హి. హ. ప. నిజాం సంస్థానపు రైల్వే

నోటీసు

వారాంతం తక్కువ [illegible] రిటర్ను టిక్కెట్లు

౧౯౩౩ సెప్టెంబరు ౭వ తేది గురువారము మొదలుకొని హైద్రాబాదు పెద్దరైలు స్టేషను సికింద్రాబాదు వ బేగంపేట వ జహీరాబాదు, మహబూబాబాదు—బీదరు, భాల్కి—ఉద్గిరు (నిజాం)లకు మధ్య ప్రతివారము గురు, శుక్రవారములయందును ఒకప్రయాణమునకగు ఛార్జికి పైన ఉంకను అందులో సగము చెల్లించినయెడల పోనురానుకూడ టిక్కెట్లు యివ్వబడును. తర్వాత సోమవారము అర్ధరాత్రిలోగా తిరిగివచ్చు ప్రయాణమును ముగించవలెను.

బాలుర టిక్కెట్లు పైరేటులో సగమునకే ఈయబడును.

ఏపరిస్థితులలో నైనను ఈ టిక్కెట్లకు చెల్లించినచార్జి వాపసు చేయబడజాలదు.

ఇతర వివరములకు ఆయాస్టేషను మాస్టర్లకుగాని క్రింద సంతకము జేసినవారికిగాని వ్రాయుడు.

చీఫ్ కమర్షియల్ మేనేజరు గారి ఆఫీసు, సికింద్రాబాదు (దక్కన్) తే౨౧ సెప్టెంబరు, ౧౯౩౩.	(ఆజ్ఞచేత) ఎచ్. ఇ. విలియంస్, చీఫ్ కమర్షియల్ మేనేజర్

—

మదరాసు హైకోర్టులో

సాధారణమైన మొదటి సివిలుసంబంధ విచారణ

ఓ. పి. నెం. ౧౧౧ ఆఫ్ ౧౯౩౧

ఇండియా కంపెనీలచట్టము ౧౯౧౩ విషయము న్ను: ది యూనివర్సల్ మ్యూచువల్ రైడ్ అండ్ ఫూర్ ఫండ్ అసోసియేషన్, లిమిటెడ్ మద్రాసు (బకాయి ప్రస్తుతము) విషయమున్ను.

ఏ. డి. తోపానాయుడు మరియు యితరులు .... ప్రతివాదులు

ది యూనివర్సల్ మ్యూచువల్ రైడ్ అండు ఫూర్ ఫండ్ అసోసియేషన్ లిమిటెడ్ .... ప్రతివాదులు

"సర్టిఫికేటు" గలవారికిని, బాండు,గలవారికిని అందరికిని:—

బాండ్లుగలవారిని సర్టిఫికేట్లు గలవారిని ప్రకటన (లు) స్వాధీనం [illegible] చేయుటకు లిక్విడేటర్లు అప్పటి [illegible] పట్టి ఒకటి తయారుచేయబడి ఈయన్యాసే పూర్తి చేయబ [illegible] [illegible] అజమైనది. ఈ సర్టిఫికేటు [illegible] లాటరీ [illegible] అయితే లాటరీ [illegible] [illegible] విషయములను [illegible] లిక్విడేటర్లు [illegible] [illegible]

బి. వి. నాగ[illegible]శాస్త్రి, బి. ఏ. (ఆనర్సు) యం. ఏ.
(ఎడింబరో), [illegible]
మేనేజరు లిక్విడేటర్

టి. వి. [illegible], బి. [illegible]
అడ్వకేటు
[illegible]

సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా, లిమిటెడు

మూలధనము రూ ౩,౩౬,౦౦,౦౦౦

వసూలైయిన ౧,౬౮,౦౦,౦౦౦

రిజర్వు ౨౦,౦౦,౦౦౦

భీమా పద్ధతి

సెంట్రల్ బ్యాంకు సేవింగ్సు బ్యాంకులో డబ్బు దాచిపెట్టుకొనువారి ఉపయోగార్థమై మేము నెలకు రూ ౧-౦-౦ రూ ౨-౦-౦ అంతకు తగ్గు మొత్తపు ప్రీమియములతో రూ ౫౦౦లు, రూ ౧౦౦౦లు విలువగల పాలసీలను క్రమముగా ఇవ్వగలము.

చెక్కులద్వారా సేవింగ్సు బ్యాంకులెక్కలనుండి తీసికొనబడుట

మా కస్టమర్లయొక్క అనుకూలమునకై క్రొత్త సేవింగ్సు బ్యాంకును ప్రవేశపెట్టినాము అందుండి డబ్బును చెక్కులద్వారా తీసికొనవచ్చును.

వివరములకు **ది సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ యిండియా** కు వ్రాయుము.

రెసిడెన్సీరోడు, హైదరాబాదు (దక్కన్) జేమ్సుస్ట్రీటు, సికిందరాబాదు (దక్కన్)

ది

స్టార్ ఆఫ్ యిండియా

ఐ & జి. అస్యూరెన్సు

కంపెనీ లిమిటెడ్

మదరాసు

నైజాంరాష్ట్రపు

బ్రాంచి:

హనుమకొండ

దక్కను

స్టార్ పాలిసీ లాభములు:

1. పాలిసీలు హాలీనామములో నివ్వబడును.
2. పాలిసీలు రద్దుకానేరవు.
3. శాశ్వత అశక్తత జెందినచో భీమా మొత్తమును పొందుట.
4. ఆకస్మిక ప్రమాద మరణము వలన రెండింతల లాభము.
5. తక్కువ ప్రీమియములు.
6. అపాయకాల విస్తరణ

ఆకర్షణీయములగు పద్ధతుల వివరములకు వ్రాయుడు

ఏజంట్లు కావలెను.

వెలువడినది. వెల: ఉచితము.

ఉచ్ఛ్రుంఖల విషాదనాటకము

గ్రంథకర్త

సురవరము ప్రతాపరెడ్డి. బి. ఏ. బి. ఎల్.

ఉత్తమ ఫైజర్ వైటు కాగితములు ౧౨౦ పుటలు.

ఇది కాశ్మీర దేశపు ౧౭ వ శతాబ్దమందలి చరిత్రకు సంబంధించిన నాటకము

వెల ౧౨ అణాలు మాత్రమే

ప్రకాశకులు—గోలకొండ పత్రికాలయము

ఆతంకనిగ్రహ మాత్రలు

ఇప్పటి బలవర్ధకౌషధములలోకెల్ల శ్రేష్ఠము

ఈమాత్రలు

అజీర్ణరోగములను పోగొట్టును.

నరములకు శక్తి నిచ్చును

జ్ఞాపకశక్తికి చురుకుదనము నిచ్చును.

రక్తమును శుద్ధిజేసి వృద్ధిజేయును.

బలమును వృద్ధిజేయును.

ప్రాణమునకు నూతనోత్తేజము నిచ్చును.

ఇంకను అనేక లాభములు గలవి.

౩౨ మాత్రలుగల డబ్బా ౧కి వెల ౧-౦-౦

ఇతర వివరములకు మేము ఉచితముగా తపాలా ఖర్చులు మీకు తగులకుండ పంపగలచిన్న పుస్తకమును

కామశాస్త్రము

చదువుడు

ఆతంకనిగ్రహఫార్మసి,

26 బ్రాడ్వే మద్రాసు.

శ్రీకృష్ణా సోపు ఫ్యాక్టరి

నిజాం సబ్బు

నైజాంసబ్బు పైనవ్రాసిన ఫ్యాక్టరీలో స్వదేశీయులచే తయారగుచున్నది. ఈసబ్బు వస్త్రములు, పట్టు వస్త్రములు ఒళ్లుమొదలగువాటికి వాడిన మురికిని శుభ్రపరచిమంచి సువాసన నిచ్చును. శరీరమునకు రాచినయెడల రోమకూపములలోనుండు మురికినితీసి శరీరమునకు కాంతినిచ్చి సౌందర్యము నిచ్చును. ఈసబ్బు ప్రతిగృహమందు నుండదగినది. సుప్రసిద్ధమైన మా నైజాం సబ్బు నైజాంరాష్ట్రమందును, బరారు దేశమందును చాలా వాడబడుచున్నది. మా ఫ్యాక్టరీలో తయారగుసబ్బు బీదసాదల సౌకర్యముకొరకు మిక్కిలి చౌకధరలకు అమ్మబడుచున్నది. నైజాంసబ్బులో ఎన్విధమైన క్రొవ్వును చేరలేదు. మతవిరుద్ధమైన క్రొవ్వుగాని మరియే యితర పదార్థముగాని యిందులో చేరియున్నదని ఋజువు చేసినవారికి రూ॥ ౨౦౦౦ బహుమాన మివ్వబడును దీనివెల డబ్బా ౧కి ౧౨ అణాలు

మేనేజింగ్, ఏజంట్ **షేక్ చాందు**

ప్రొప్రైటర్సు.

కాలేరు క్రిష్ణయ్యా అండ్ బ్రదర్సు

మహంకాళి గుడివీధి, సికిందరాబాదు-దక్కన్

స్వదేశీ స్టేషనరి కావలయునా?

అన్నిరకముల స్వదేశీ కాగితములను స్టార్ ఆఫ్ ఇండియా పెన్సళ్లను, ప్రింటింగుఇంకులు మావద్ద యెల్లప్పుడు స్టాకులో నుండును, వ్యాపారస్థులకు మా పుస్తకములపై వారి పేర్లను అచ్చొత్తించి యిచ్చెదము. పాఠశాలలనుండి జిల్లాలనుండి వచ్చు ఆర్డర్లను జాగ్రత్తగా విచారించెదము. ఉత్తరప్రత్యుత్తరములు ఇంగ్లీషులో జరుపవలెను.

దక్కన్ కమర్షియల్ ఎండుకో

(మదరాసు పెన్సళ్లకు ఏజంట్లు

గౌలిగూడ, హైదరాబాదు)

శ్రీకృష్ణాభవను హొటలు

ఆబిడ్ బిల్డింగు హైదరాబాదు

ఇక్కడ సకల ఫలహారములు, మంచి భోజనము. ప్రయాణికులకు విశ్రాంతి సౌకర్యములు అన్నియు న్యాయమైన వెలలలో లభించగలవు. సేటుకట్ సామానులుకూడ ఇచట అమ్మబడును.

కే. యస్. కృష్ణయ్య ప్రొప్రయిటర్

Sree Kri-hna ha'an Hotel.

వర్తకులకు లాభము

గోలకొండ పత్రికయందు ప్రకటన వేయించి మీవ్యవహారమునందు లాభము పొందుడు.
ఈపత్రిక నిజాంరాష్ట్రమునందంతటను, బ్రిటిషిండియాయందును విరివిగా ప్రచారము చేయుచున్నది.
ప్రకటనరేట్ల వివరములకు:— మేనేజరు గోలకొండపత్రిక, హైదరాబాదు అనివ్రాయుడు.

G No N 4

Reg No M. 2185

STAMP

Printed and published by G. Rama Krishna Reddy at the Golkonda power Press, Hyderabad Editor K. Bala krishna Reddy